జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 13 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 189 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:23 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము, ఫలితము: కార్యజయం , స్త్రీ సౌఖ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

**రీల్స్, తదితర కార్యకలాపాల నిషేధం**

న్యూఢిల్లీ, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో

మిగతా1 2లో..

## డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

**ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం**

**కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి**

న్యూఢిల్లీ, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై

మిగతా 2లో..



# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము**

**హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు**

న్యూఢిల్లీ, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు

మిగతా 2లో..

## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కి

**యువతరం నిరసనలతో దిగివచ్చిన ప్రభుత్వం, సైన్యం**

**ప్రమాణ స్వీకారం చేసిన సుశీల కర్కి**



న్యూఢిల్లీ, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): నేపాల్‌లో రాజకీయ సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడింది. నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ సారిథిగా మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి ప్రమాణం స్వీకారం చేశారు. శుక్రవారం రాత్రి అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ప్రమాణం చేయించారు. నేపాల్ మాజీ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన కర్కి, నేపాల్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రికార్డ్ సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమాం నేపాల్ రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం రాత్రి 9:30 గంటలకు

మిగతా 12లో..

## దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

**గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు**

**తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు**

**పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు- పుష్కరాల ఏర్పాట్లు-, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి,

మిగతా 2లో..

## ఈ నెల 15 నుంచి కాలేజీలు బంద్


- ప్రైవేట్ కాలేజీలు సంచలన నిర్ణయం
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై నిరసన
- 10వేల కోట్ల బకాయిలు రావాలని ఆవేదన

హైదరాబాద్, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): తెలంగాణలోని ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీలు సంచలన నిర్ణయం తీసుకున్నాయి. ఈ నెల 15వ తేదీ నుంచి నిరవధిక బంద్‌కు రెడీ అవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని

మిగతా 12లో..

# 100 శాతం వరకు సుంకాలు విధించండి

**భారత్, చైనాలపై ట్రంప్ అక్కసు.. జీ7 దేశాలపై అమెరికా ఒత్తిడి**



న్యూఢిల్లీ, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తున్న భారత్, చైనాలపై అమెరికా తీవ్రస్థాయిలో ఒత్తిడి పెంచుతోంది. ఈ రెండు దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 నుంచి 100 శాతం వరకు భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధించాలని ట్రంప్ సర్కార్ ప్రతిపాదించింది. ఈ విషయంలో తమతో కలిసి రావాలని జీ7 దేశాలపై ఒత్తిడి తీసుకువస్తోంది. దీనిపై చర్చించేందుకు జీ7 దేశాల ఆర్థిక మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం కానున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి ప్రధాన ఆదాయ వనరు చమురు అమ్మకాలేనని అమెరికా వాదిస్తోంది. భారత్, చైనాలు రష్యా నుంచి చమురు కొనడం వల్లే పుతిన్ సైనిక చర్యలను కొనసాగించగలుగుతున్నారని అమెరికా ట్రెజరీ విభాగం ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించారు. రష్యాను శాంతి చర్చలకు దారికి తెచ్చేందుకు, వారి ఆదాయాన్ని దెబ్బతీయడానికి ఈ సుంకాలు తప్పనిసరని అమెరికా చెబుతోంది. యుద్ధం

మిగతా 2లో..



## బ్రహ్మానందం ప్రతిభ కలిగిన నటుడు

**తెరపై ఆయన కనిపిస్తేనే ఆనందం**

**ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించిన వెంకయ్య**

న్యూఢిల్లీ, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): తెలుగు సినిమా పరిశ్రమకు దొరికిన వజ్రం హాస్యనటు-డు బ్రహ్మానందం. తెలుగు చిత్రాల్లోనే కాకుండా అనేక విభిన్న భాషా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పరిచయం అక్కర్లేని వ్యక్తిగా ఎదిగిన ఆయన

మిగతా 12లో..

# సింగరేణికి కొత్త బ్లాక్‌లు దక్కడం లేదు

**ఖనిజాల తవ్వకాల్లోనూ సింగరేణికి ప్రాధాన్యం ఇవ్వాలి**

**గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతున్న సింగరేణి**

**మీడియా సమావేశంలో డిప్యూటి సీఎం భట్టి**



హైదరాబాద్, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో..

## కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 15న

మిగతా 12లో..

## కర్నాటకలో మళ్లీ కులగణన

**సామాజిక అసమానతలు గుర్తించేందుకు సర్వే**

**కర్నాటక సిఎం సిద్దరమాయ్య స్పష్టీకరణ**

బెంగళూరు, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిన నివేదికను అంగీకరించబోమని.. సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 7

మిగతా 12లో..

# రెండురోజులు అతి భారీ వర్షాలు

**ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం**

**తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం**

- మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు
- హైదరాబాద్ మూసీకి భారీగా వరదపోటు
- జంటజలాశయాలకు మరోమారు వరద
- దిగువకు నీటి విడుదలతో మూసీ ఉరకలు
- పరివాహక ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



హైదరాబాద్, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మానేరు వాగుకు ఇంతకింతకూ పెరుగుతూ భయంకరంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన

మిగతా 2లో..

# సంపాదకీయం

## దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే !

ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ..ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డిల మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రసూరీడు ఏచూరీ కూడా అస్తమించి ఏడాది కావస్తోంది. ఇంతకాలం ఓ తెలుగు నేత ఉన్నాడన్న ధీమా ఉండేది. చిమ్మ చీకటిలో మిణుమిణుకుమంటూ కనిపించే మిణుగురు పురుగులా సీతారం ఏచూరీ కనిపించేవారు. ఆయన జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు కూడా జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు కూడా గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. సురవరం సుధాకర్ రెడ్డి కూడా సిపిఐ క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాక, ఇటీవలే మరణించారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్‌ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. నిబద్ద రాజకీయాలు నడపకుంటే రాణించడం కష్టం. నిజాయితీ కూడా చాలా ముఖ్యం. అది లేకుంటే ఎంతటివారైనా కాల ప్రవాహంలో కొట్టుకు పోతారు. కెసిఆర్ తనయ కవిత కూడా మంచి వక్త. ఎంపిగా ఆమె బాగా రాణించారు. కానీ లిక్కర్ స్కామ్ ఆమె రాజకీయ ప్రస్థానంపై బురద జల్లింది. ఆ మరకను చెరిపేసుకోవడం అసాధ్యం. దీంతో ఆమె కూడా ఇక రాణించడం కష్టం. జాగృతి పేరుతో ఆమె రాజకీయాలు చేస్తున్నా..తెలంగాణలో ఆ కుటుంబం మొత్తం అవినీతి పంకిలంలో మునిగిన కారణంగా వారిని నమమడం కూడా కష్టమే. మొత్తంగా ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో తెలుగువారు లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని పూడ్చాల్సిన బాధ్యత మనపైనే ఉంది. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్‌ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

## ఈ నెల 15 నుంచి కాలేజీలు బంద్

మొదటిపేజీ తరువాయి..

డిమాండ్ చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నాయి. సెప్టెంబర్ 15న ఇంజినీర్స్ డే నేపథ్యంలో ఆ రోజును బ్లాక్ డేగా ప్రకటిస్తూ ఇంజినీరింగ్, ఫార్మా, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ సహా వృత్తి విద్యా కాలేజీలు బంద్ పాటిస్తాయని ఉన్నత విద్యా సంస్థల ఫెడరేషన్ తెలిపింది. ఈ క్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్‌ను కలిసిన ఫెడరేషన్ నాయకులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు బంద్ కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు సుమారు రూ.10 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సి ఉందని ఫెడరేషన్ నాయకులు తెలిపారు. ఈ నిధులు తక్షణమే విడుదల చేయకపోతే కాలేజీల నిర్వహణ తీవ్రంగా దెబ్బతింటుందని.. విద్యా రంగం అగాధంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా కాలేజీల యాజమాన్యాలు ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను కలిసి బకాయిల విడుదలకు విజ్ఞప్తి చేశాయి. ఈ సమస్యపై ప్రభుత్వానికి మెమోరాండం కూడా అందజేశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నిరసనగా ఈ నెల 15వ తేదీ నుంచి వృత్తి విద్యా కాలేజీలను మూసివేస్తున్నట్టుగా ప్రకటించారు.




## దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు-ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు- వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు- భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ఎ÷-లాన్ చేసుకోవాలన్నారు.

అలాగే, మహా కుంభమేళాతో పాటు- గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు- గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు- అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.



## 100 శాతం వరకు సుంకాలు విధించండి

మొదటిపేజీ తరువాయి..

ముగిసిన రోజే ఈ సుంకాలను ఎత్తివేస్తామని కూడా స్పష్టం చేసింది. అయితే, అమెరికా ప్రతిపాదనను యూరోపియన్ యూనియన్ (ఈయూ) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. భారత్, చైనాలతో వాణిజ్య సంబంధాలు దెబ్బతింటే ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని, ప్రతీకార చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని బ్రస్సెల్స్ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుంకాలకు బదులుగా, రష్యా ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్న తమ 2027 గడువును మరింత ముందుకు జరపాలని ఈయూ భావిస్తోంది. ఆసక్తికరంగా, అమెరికా ఒకవైపు సుంకాల ఒత్తిడి తెస్తున్నప్పటికీ, మరోవైపు భారత్‌తో సత్సంబంధాలను కోరుకోవడం గమనార్హం. కొన్ని భారతీయ దిగుమతులపై ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించినప్పటికీ, ఇరు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను తొలగించేందుకు చర్చలు కొనసాగుతున్నాయని అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా తెలిపారు. "నా మంచి మిత్రుడు, ప్రధాని మోదీతో త్వరలోనే మాట్లాడతాను" అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. మరోవైపు, అమెరికా ఒత్తిడిని ఈయూ పక్కనపెట్టి భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై చర్చలను వేగవంతం చేసింది. ఈ చర్చలలో భాగంగా యూరోపియన్ కమిషనర్ ఫర్ ట్రేడ్ మారోస్ షెఫ్‌కోవిచ్, భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌తో ఈరోజు సమీక్ష జరపనున్నారు. ఈ పరిణామాలు ప్రపంచ వాణిజ్య రంగంలో భారత్ ప్రాధాన్యతను స్పష్టం చేస్తున్నాయి.

## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం



మొదటిపేజీ తరువాయి..

జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## రెండురోజులు అతి భారీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిల్లపల్లి- ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగటంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా తయారైంది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగి పోయిన దృశ్యాలు ఆంతోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. మరోవైపు గేట్లు- ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి ఈ వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు- ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధృతి అధికంగా ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మలచెరువు మత్తడి పడుతుండడంతో అటు-వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. మరో మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రాత్రి సైదాపూర్‌లో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు- అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షానికి వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామ పరిధిలోని ఇందిరాసాగర్ నిండుకుండలా మారి అలుగు పోస్తోంది. మజీద్‌పూర్, గుంతపల్లి గ్రామాల మధ్య ఏరులో వరద నీరు ఉరకలేస్తోంది. కల్వర్టు మీదుగా వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు మరోమారు భారీగా వరద నీరు చేరుకుంది. అలాగే మూసీకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు జీహెచ్‌ఎంసీ అధికారులు. జంట జలాశయాల గేట్లు- ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసీ.



జియాగూడ, పురానాపూల్, చాదర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది మూసీ. ఈ క్రమంలో జియాగూడ, పురానాపూల్ వద్ద ఆలయాలు, ధోబీ ఘాట్లు- నీట మునిగాయి. భారీగా వరద నీరు చేరడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డు మార్గం మూసివేశారు. అలాగే, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. భారీగా వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎనిమిది గేట్లు- ఎత్తివేశారు. జంట జలాశయాల నుంచి 8,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 5, 215 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 2800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 5500 క్యూసెక్కులకు చేరింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 2300 క్యూసెక్కులకు చేరింది.

## సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

మొదటిపేజీ తరువాయి..

మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, -ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు- ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం అని సర్క్యులర్‌లో పేర్కొంది. హై సెక్యూరిటీ- జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.

## డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

మొదటిపేజీ తరువాయి..

కేంద్రం క్లారిటీ- ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు- కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు- చెప్పారు. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు- కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదాచేయటంతో పాటు- భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్ లో ఇథనాల్ మిక్సింగ్ పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఈ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని అన్నారు. ఇథనాల్ వల్ల వాహనాల ఇంజన్లు పాడవుతాయనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు. కానీ కొందరు నిపుణులు మాత్రం ఇథనాల్ వల్ల పాత వాహనాల్లో ఇంజిన్లో తుప్పు, రబ్బర్ భాగాలు పడవటం జరుగుతుందని అంటున్నారు. మైలేజ్ కూడా దెబ్బతింటు-ందని చెబుతున్నారు. ప్రస్తుతం డీజిల్ విషయంలో ఐసోబుటనాల్ కలపాలనుకోవటానికి కారణం అందులో ఇథనాల్ కంటే ఎక్కువ ఎనర్జీ ఉండటమే. డీజిల్‌లో కలిపినప్పుడు ఇంజిన్ పనితీరు మెరుగుపడి కాలుష్యం కూడా తగ్గినట్లు- గుర్తించారు. ఇథనాల్ మాదిరిగానే ఐసోబుటనాల్ కూడా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారు చేస్తారు. ఇక్కడ అసలు సమస్య ఏంటంటే ఐసోబుటనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడమే. దీని శుద్ధికి కర్మాగారాలకు నూ టెక్నాలజీ అవసరం ఉందని తెలుస్తోంది.

## సింగరేణికి కొత్త బ్లాక్‌లు దక్కడం లేదు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు- వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క



పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు- వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్ లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో, కర్ణాటకలో రాగి, బంగారం, మైనింగ్ గనుల తవ్వకాల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొన్నదని భట్టి తెలియజేశారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో వెళ్తుందని, దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంతో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనడం లేదని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో ఎందుకు పాల్గొనడం లేదో తాము పరిశీలించామని అన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్ లు ప్రైవేటు- వ్యక్తులకు వెళ్తాయని, సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాక్ లు దక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. కొత్త బ్లాక్ లు కేటాయించకపోవడంతో సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి వస్తోందని, కొత్త బ్లాక్ లు రాకుంటే సింగరేణి మూసి వేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సింగరేణికి కొత్త బ్లాక్ లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు- రాష్ట్రానికి నష్టం అని హెచ్చరించారు. వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## తిరుపతి,కానిపాకం అరుణాచలం పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు

**– డిపో మేనేజర్ కె పండరి**



**ఖానాపూర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** మహా పుణ్యక్షేత్రాలైన తిరుపతి కానిపాకం అరుణాచల దేవాలయాలకు ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు దీన్ని భక్త ప్రయాణికులు ఉపయోగించుకోవాలని నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ పండరి ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 16 మంగళవారం నుండి తిరుపతి, కానిపాకం, అరుణాచలం పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సు నిర్మల్ నుండి 16వ తేదిన మధ్యాహ్నం ఒంటి గంటకు బయలు దేరి 17 వ తేదీ ఉదయం 6 గంటలకు బస్సు చేరుకుంటుందని ఆయన వివరించారు. దిగువ తిరుపతిలో శ్రీనివాస కాంప్లెక్స్ లో సర్వ దర్శనం టికెట్లు తీసుకొని దేవస్థానం వాళ్లు ఇచ్చిన టైమ్ లో శ్రీవారి దర్శనం చేసుకోవచ్చున్నారు. టికెట్లో ఉన్న టైమ్ లోపల దిగువ తిరుపతి లో గోవింద రాజుల దర్శనం, పద్మావతి అమ్మవారి దర్శనం చేసుకొని తిరుమల చేరుకొని స్వామి వారిని దర్శించుకొని తెల్లవారు 18న ఉదయం 6 గం!! లకు తిరుపతి నుండి బయలు దేరి కానిపాకం వరాహ సిద్ధి వినాయక టెంపుల్ కానిపాకం దర్శించుకొని తమిళనాడులోని తిరువన్న మలై అరుణాచలేశ్వరుని దర్శనం గిరి ప్రదక్షిణ చేసుకొని తిరిగి నిర్మల్ చేరుకొవచ్చని వివరించారు 5 రోజుల యాత్ర ఉంటుందని, ఒకరికి 6300రూ!! లు పోను, రాను ఉంటుందని ఈ అవకాశం సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.మరిన్ని వివరాలకు 9959226003, 83280 21517, 7382842582 లో సంప్రదించా లని ఆయన కోరారు.

## మరమ్మత్తుల దృశ్య నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**– ఏఈ రాంసింగ్ వెల్లడి**



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ తో పాటు మండలం లోని పలు గ్రామాల్లో నేడు శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరమ్మత్తుల దృశ్య విద్యుత్తులో అంతరాయం కలుగుతుందని ఎఇ రామ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు 33/11కేవీ ఎస్ ఎస్ , ఖానాపూర్, సుర్జాపూర్, పాత ఎల్లాపూర్, సత్తెనపల్లి, బీర్నంది, కడం, లింగాపూర్, బెల్లల్ నెలవారి మరమ్మత్తుల వారిగా 33కెవి కడెం పెంబి ఫీడర్ పైన చెట్ల కొమ్మలను తొలగించుటకు విద్యుత్ లైన్లో ఉన్న మరమ్మతులను సరి చేయుట కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలన్నిటికీ విద్యుత్ అంతరాయం విద్యుత్ వినియోగదారులు రైతులు ఈ అసౌకర్యాన్ని చింతిస్తూ విద్యుత్ శాఖకు సహకరించగలని, రైతులకు ముఖ్య గమనిక త్రీఫేస్ కరెంటు అంతరాయం (పోయిన కరెంటు మూడు గంటలు) రాత్రి సమయంలో సౌకర్యం కల్పిస్తున్నట్టు విద్యుత్ అధికారి ఏం రాంసింగ్ అన్నారు.

## భారతీయ జనతా పార్టీ పిలుపు

**– నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమాలు**



**నిర్మల్, సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి :** నిర్మల్ కేంద్రంలో ఈ రోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లాలో 17వ తేదీ నుండి 2వ తేదీ వరకు నరేంద్ర మోదీ గారి జన్మదినం నుండి గాంధీ జయంతి వరకు సేవా పక్షంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్మల్ పట్టణ కార్యశాలలో జిల్లా కన్వీనర్ మెడిసెమ్మే రాజు తెలిపారు. కార్యక్రమ వివరాలు ఇలా ఉన్నాయి అన్నారు. ఈ నెల 17వ తారీఖున జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, పట్టణాల్లో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలి. అలాగే 18వ తారీఖున ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ లో చిత్ర లేఖనం నిర్వహించాలి.మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. 25వ తారీఖున ప్రవాస్ బూత్ స్థాయిలో మొక్కలు నాటడం, దీన్ దయాళ్ గారికి నివాళులు అర్పించడం. మరియు జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం.డాక్యుమెంటరీ ప్రదర్శన, ఖాదీ స్టాల్. 27వ తారీఖున దివ్యాంగులకు సన్మానం, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ, ఎంపీ, ఎమ్మెల్యే గార్ల నియోజకవర్గాల్లో నిర్వహించాలి. వచ్చే నెల 2వ తారీఖున లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ గార్ల చిత్రాలకు పుష్పాంజలి.ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు. పైన పేర్కొన్న కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వడ్లకొండ అలివేలు మంగ, ఒడిసెల అర్జున్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, ఆకుల కార్తీక్, నాయకులు గిల్లి విజయ్, కొండజి శ్రావణ్,జైల లింగం తాజా మాజీ కౌన్సిలర్లు నరేందర్, పద్మాకర్, నవీన్‌తో పాటు పట్టణ కార్యవర్గం పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలు సందర్శించిన ఉద్యాన శాఖ అధికారిని



**జన్నారం, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని చింతగూడ , కిష్టాపూర్ గ్రామాలలోని కూరగాయలు తోటలను శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా ఉద్యానశాఖ అధికారిణి సహజ సందర్శించారు. మిర్చి, బీరకాయ, కాకరకాయ పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె పంటలో వచ్చే మెలకువలు, సస్యరక్షణ, తోటల్లో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై వివరించారు. రైతులు వివిధ కూరగాయల్లో చీడపీడల్లో సస్యరక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఉద్యాన పంటల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీల వివరాలను రైతులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి ఆడెపు శేఖర్, ఆయిల్ పామ్ సాయి వంశీ, రైతులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలంటూ, ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు కుష్బూ గుప్తాలకు వినతి పత్రాలు అందజేసిన సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ సునారికారి రాజేష్




**ఖానాపూర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని పలు మండల గ్రామాల్లో నివసిస్తున్న చెంచు గిరిజన తెగలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఉట్నూర్‌లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జుపటేల్ ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్య దర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూ కడెం మండలంలోని లింగా పూర్ గ్రామంలో ఆదిమా గిరిజనలు చెంచులు గత 70 సంవత్సరాల నుండి జీవిస్తున్నారు. వీరికి ఉండేందుకు గూడు నీడ లేదని నేటి వరకు డేరాలు వేసుకొనిఉంటున్నారని వివ రించారు. ఇంత వరకు ఏ ప్రభుత్వం ఇళ్ళు ఇవ్వలేదని వీళ్లు గతంలో వేట మీద ఆధారపడి బ్రతుకు కొనసా గించే వాళ్లు. టైగర్ జోన్ వల్ల జీవన ఆధారం కోల్పో యారు. దీని వల్ల పేపర్ డబ్బాలు ఎరుకొని బ్రతుకుచు న్నారన్నారు. ప్రభుత్వం చెంచులకు నిరుపేదలకు ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేయించి పేదలను ఆదుకోవా లని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్పందించి ప్రభుత్వపరంగా ఇందిరమ్మ ఇండ్లు అన్ని రకాలుగా ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. ఐటీడీఏ పీవో చెంచుల సమస్యల పరిష్కరిస్తూ ఇందిరమ్మ ఇండ్ల జాబి తాలో ఉన్నదా లేదా చెక్ చేసి లేకుంటే చేర్చాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, అడ్వకేట్ నే దూరి జాకబ్, స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ నేదురి లలిత కుమారి, చెంచులు శిరీష చంద్రకళ పూజిత కళ చెంచులక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్త పట్ల కుల వివక్షత నిజమే...

**– ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నిర్ధారణ – అధికారులు గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించాలి..**
**సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలి – చిన్న బెండరను సందర్శించిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ**



**వాంకిడి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** కుంరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని చిన్న బండార గ్రామంలో అంగన్వాడి టీచర్గా విధులు నిర్వహిస్తున్న ఇగరపు లక్ష్మి పట్ల గ్రామస్తులు కుల వివక్షతను చూపుతునట్లు తమ పరిశీలనలో తేలిందని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం వాంకిరి మండలంలోని చిన్న బెండర గ్రామాన్ని సందర్శించి ఇక్కడ చోటు చేసుకున్న విషయంపై విచారణ జరిపినట్లు వారు తెలిపారు. చిన్న బెండర గ్రామం మొత్తం బిసి బారె కులస్తులు నివసిస్తుండగా గత ఐదు సంవత్సరాల క్రితం ఎగరపు లక్ష్మి అను దళిత మహిళ ఇక్కడికి అంగన్వాడీ టీచర్గా బదిలీపై వచ్చిందనీ, అప్పటినుండి అడపా దర్ప కుల వివక్షత ప్రదర్శించినప్పటికీ అంగన్వాడి టీచర్ లక్ష్మి దానిని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతుంది. కానీ ఇటీవల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, గత కొన్ని రోజులుగా ఆమె వండిపిచ్చిన అన్నాన్ని కూడా గ్రామస్తులు తినకుండా ఆమెను బహిష్కరిస్తూ వస్తున్నారని, గ్రామంలో నిర్మించిన ఆంజనేయస్వామి గుడి పనుల కొరకు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మేస్త్రీలు మరియు కూలీలు అంగన్వాడి నిర్వహిస్తున్నారు గదిలో ఉండడానికి అనుమతించాలని గ్రామస్తులు అంగన్వాడి కార్యకర్తలు ఆదేశించారు దీనికి ఆమె ఒప్పుకోకపోవడంతో అంగన్వాడి గది తాళాలు పగలగొట్టి మేస్త్రీలు కూలీలను గ్రామస్తులు అందులో ఉంచారు. ఈ విషయంపై అంగన్వాడి టీచర్ తమ అధికారులకు సమాచారం ఇచ్చి గ్రామస్తుల మాటను కాదనడంతో ఈ కథ మొదలైందని వారు పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచం సాంకేతికంగా ఎంతో ముందుకు సాగుతున్నప్పటికీ గ్రామాలలో ఇప్పటికీ దళితులు కులవ్యక్షితము ఎదుర్కొంటున్నారని దీని రూపంలో అధికారుల విఫలవుతున్నారని వారన్నారు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి ఒక అంగన్వాడీ టీచర్ కె ఇలా కులవివక్షత ఎదురవుతుందంటే సామాన్య ప్రజల మాట ఇక దేవుడే ఎరుగు అని వారన్నారు. గ్రామాన్ని సందర్శించిన కమిటీ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా గ్రామంలోని పరిస్థితిని స్థానిక వాంకిడి ఎమ్మార్వో కవిత, సీఐ సత్యనారాయణ దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు,గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం పై వారితో మాట్లాడినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు, అంబేద్కర్ సంఘం, జాతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు అశోక్ మహల్కార్, బంజారా బేరి యువజన అధ్యక్షులు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గోపాల్ నాయక్ ,ఇగరపు గణేష్, శ్యామ్ రావు డోండుజి దుర్గే, సామాజిక కార్యకర్త ఎమ్మార్పీఎస్ నాయకులు పొన్నాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ కోసమే శాంతి భద్రతల పరిరక్షణ


**– సిఐ సత్యనారాయణ – సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాల స్వాధీనం...**






**వాంకిడి, సెప్టెంబర్12( ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి నేరాల నియంత్రణకు పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించినట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఉదయం వాంకిడి మండలంలోని బంబారా గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు, స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి, గుడుంబా, రేషన్ సరఫరా వంటివి తమ దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 ను సంప్రదించాలని, లేదా నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి ఎస్సై మహేందర్, కెరెమేరి ఎస్సై మధుకర్, 20 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్బందులకు గురవుతున్నారు...



**బెజ్జూర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని శివారులోని సర్వేనెంబర్ 761, 762, భూముల పట్టాలు పునరుద్ధరించాలని తాసిల్దార్ రామ్మోహన్‌కు చిన్న సిద్ధాపూర్ రైతులు వినతి పత్రం సమర్పించారు. భూప్రక్షాళన సర్వేలో ఈ భూములు ఆన్లైన్లో నుండి తొలగించారు. గతంలో ఈ భూములకు పంట రుణాలు సైతం పొందారు. ప్రస్తుతం రుణాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నామని తేలిపారు.

## గోడ పత్రాలను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ రాజలింగు..



**మందమర్రి, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు శుక్రవారం గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతు వచ్చే వారం హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫోటోగ్రఫీ ఒక సృజనాత్మకత పూర్తిగా మారిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా కొత్త పరికరాలు, డిజిటల్ టెక్నాలజీలు ఫోటో గ్రాఫర్స్ కు ఎంతో దోహదపడుతాయని అన్నారు. యువత ఈ రంగాన్ని వృత్తిగా ఎంచుకోవడం ద్వారా మంచి అవకాశాలను అందిపుచ్చుకొని గొప్ప పేరు ప్రఖ్యాతలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అప్పసు రామన్న, ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, సలహాదారులు నక్క తిరుపతి, ఏం.వి. సత్యనారాయణ, జాడి ముకుందాం, నక్క పవన్, ఆర్. సుజిత్, వలస మణిరజ్, కే. హరి కృష్ణ, పసుల రవి, సిపతి రవి, మొగిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమృత మల్లమ్మకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు



**మందమర్రి, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి) :** పట్టణంలోని యాపల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న అమృత మల్లమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు. మల్లమ్మ మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు శుక్రవారం ఆమె మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లాల ఓదెలు మాట్లాడుతూ, మల్లమ్మ కుమారుడు భవనందం తన సన్నిహిత మిత్రుడని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుడిగా సేవలు అందించిన భవనందం నాలుగేళ్ల క్రితం మరణించినట్లు పేర్కొన్నారు. అమృత మల్లమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సోతుకు సుదర్శన్, పోలు శ్రీనివాస్, జె. రవీందర్, బత్తుల శ్రీనివాస్, బండారు సూరిబాబు, అబ్బాస్, తిరుపతి రెడ్డి, కనకయ్య, రాజకుమార్, సురేందర్, ఐలయ్య, సాగర్, నరసయ్య తదితరులు కూడా నివాళులు అర్పించారు.

## ఈ నెల 15న మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు ప్రారంభం

**– మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్.దేవేందర్**




**మంచిర్యాల 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 15వ తేదీన మంచిర్యాల రైల్వే స్టేషన్ లో కేంద్ర హోమ్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా వందే భారత్ రైలు ప్రారంభించడం జరుగుతుందని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ మంచిర్యాల చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ ఎన్. దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15వ తేదీ ఉదయం 8.15 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ లో వందే భారత్ 20101 నాగ్ పూర్ – సికింద్రాబాద్ రైలును జెండా ఊపి ప్రారంభించడం జరుగుతుందని, అధికారులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఏఐటీయూసీ అంగన్వాడి సభ్యులు టీఎన్జీవోలో చేరిక



**ఖానాపూర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ ఐసిడిఎస్ పరిధిలో కడం బెల్లల్ సెక్టార్లకు చెందిన 20 మంది ఏఐటీయూసీకి చెందిన ఆయాలు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ ఆధ్వర్యంలో చేరారు ఖానాపూర్ పట్టణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో చేరిన వర్కర్స్ ఆయాల న్యాయమైన కోరికలు తీర్చేతకు యూనియన్ పని చేస్తుందని ఇందులో చేరడం పట్ల స్వగా తీస్తున్నట్లు అలాగే అంగన్వాడి టీచర్లకు 26వేలు ఆయన 18 వేతనాలు చెల్లించాలని చేశారు ఐసిడిఎస్ పరిధిలోగల ఖాళీలను ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు తల్లులకు బాలింతలకు సేవలందిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని సందర్భంగా కోరారు కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి కడం బెల్లాల్ సెక్టార్ అంగన్వాడీలు విజయ నిర్మల రత్నమాల మంగ లక్ష్మి జ్యోతి భాగ్యరేఖ బాలమని తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి




**ఖానాపూర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని 24 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడిన రంగపేటతో 25 గ్రామపంచాయతీ గ్రామాల్లో ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని ఖానాపూర్ ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు అన్నారు ఈ సందర్భంగా శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పట్టణ మున్సిపల్ వార్డు అధికారులు మున్సిపల్ కమిషనర్ గృహ నిర్మాణశాఖ అధికారులు మేస్త్రీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీలు పట్టణాల్లో వార్డు అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ లబ్ధిదారులకు చేయూతనిస్తూ నిర్మాణాలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా మేస్త్రీలకు సైతం ఆదేశాలు జారీ చేశారు.

**నిర్మాణం పూర్తిచేసిన లబ్ధిదారునికి సన్మానం :** మండలంలోని తర్లపాడు గ్రామానికి చెందిన నరసయ్య తన ఇంటి నిర్మాణాన్ని స్లాబ్ వేయించి తుదిదశకు నిర్మించిన సందర్భంగా సంబంధిత గృహ నిర్మాణ మండల అధికారులు ఈ సమావేశంలో సన్మానించారు.

## పాఠశాలలను సందర్శించిన ప్రత్యేక అధికారి జీవరత్నం

**– రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం**





**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జిల్లా సిపిఓ ఖానాపూర్ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం శుక్రవారం కేజీబీవీ హై స్కూల్ కళాశాలలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల స్థితిగతులను పరిసరాలను సందర్శించారు అనంతరం అదే గ్రామం మస్కాపూర్ ప్రభుత్వ హైస్కూల్ను సందర్శించి ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోనగిరి నరేందర్రావుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ఆయనను శాలువాతో సత్కరించారు ప్రతి విద్యా సంవత్సరంలో ఈ హై స్కూల్ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు చదువు విద్య బోధనలు మంచిగా జరిగి రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు పొందాలని సిపిఓ జీవరత్నం కోరారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చిక్యాల రత్నాకర్ రావు కార్యదర్శి కల్పన కేజీబీవీ బాలిక రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎరువుల సరఫరాలో కేంద్రం విఫలం, కొరత తీర్చాలి

**– రాష్ట్ర బహుజన కమ్యూనిస్టు పార్టీ సభ్యులు పసుపుల వెంకన్న**



**ఖానాపూర్ సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి) :** ఈ ఏడు ఋతుపవనాలు తొందర్లో వచ్చి రైతులు సంతోషపడుతున్న వేళ అధిక వర్షాలు వరదలతో నష్టపోయి, వేసిన పంటలకు ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర బహుజన కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు పసుపుల వెంకన్న ఖానాపూర్ లో విడుదల చేసిన ప్రకటనలో అన్నారు నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గం లోని ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి జన్నారం తదితర మండలాల్లో రైతులు ఎరువుల కోసం పరిగెపులపడి అనేక అవస్థలకు ఇబ్బందులకు గురి అవుతున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లా వ్యవసాయ అధికారులు పాలకులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు వెంటనే ఎరువులు సరఫరా చేసి రైతుల నాదుకోవాలని పసుపుల వెంకన్నడిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతుల తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# అయిజ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ టిశ్రీనివాసరావు

– పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలి – డయల్ -100 కాల్స్‌కు బ్లూ కోల్ట్స్ సిబ్బంది వెంటనే స్పందించాలి





**గద్వాల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** అయిజ పోలీస్ స్టేషన్ ను ఎస్పి టీ.శ్రీనివాస రావు ఆకస్మిక%శీ%గా సందర్శించి,తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లోని పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ -100 కాల్స్ కు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అయిజ ఎస్సై పి.శ్రీనివాస రావుని ఆదేశించారు.శుక్రవారం అయిజ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను,స్టేషన్ పరిసరాలను,పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు.అందులో భాగంగా సిబ్బంది యొక్క ప్రాపర్ యూనిఫామ్ మెంటేనేన్స్ ను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు.రిసెప్షన్,స్టేషన్ రైటర్,టెక్ టీమ్,ఎస్ హెచ్ వో,మెన్ రెస్ట్ రూమ్,లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు.స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,బీట్ డ్యూటీ బుక్స్,సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ,పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు,వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్,పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి,ఎక్కడెక్కడ,ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్,పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని, సిబ్బంది తమకు కేటాయించిన కాలనీలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని,తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాల పై,మూడ నమ్మకాలు,బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు.ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ టాటా బాబు,ఎస్సై పి.శ్రీనివాసరావు,ఎస్సై తరుణ్ కుమార్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫైబర్ నెట్ కేబుల్ తొలగింపు



**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో విద్యుత్ స్తంభాలకు అడ్డంగా ఉన్న ఫైబర్ నెట్ కేబుళ్లను విద్యుత్ శాఖ అధికారులు తొలగిస్తున్నారు. దీనివల్ల ఇంటర్నెట్ సేవలునిలిచిపోయి ఇబ్బందులు పడుతున్నామని. వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నెట్ కేబుళ్లను 15 అడుగుల ఎత్తులో ర్పాటు చేసుకోవాలని ఇంటర్నెట్ ఆపరేటర్లకు హెచ్చరించినప్పటికీ వారు పట్టించుకోకపోవడం లేదని అందుకే తొలగింపు చర్యలు తీసుకున్నట్లు అసిస్టెంట్ ఇంజినీర్ మాన్య నాయక్ తెలిపారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ విషయాల్లో పట్టు సాధించే విధంగా, వారికి అర్థమయ్యేలా బోధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రం మర్రికుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా నేర్చుకునేందుకు ఏర్పాటు చేసిన ఏఐ క్లాసెస్ ను పరిశీలించారు. విద్యార్థులకు వేర్వేరు లాగిన్ సౌకర్యం ఇవ్వాలని, కంప్యూటర్లు, ఇంటర్నెట్ సహా అన్ని రకాల సౌకర్యాలు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనంతరం కలెక్టర్ ఇంటర్ విద్యార్థుల వీక్లీ పరీక్షల మార్కుల పట్టికను తెప్పించుకుని పరిశీలన చేశారు. విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ విషయాల్లో బాగా వెనకబడి ఉన్నారని గుర్తించిన కలెక్టర్ అందుకు గల కారణాలపై ఆరా తీశారు. విద్యార్థులు సులభ పద్ధతిలో ఫిజిక్స్ కెమిస్ట్రీ నేర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులు ఆయా విషయాల్లో మంచి ఫలితాలు సాధించేలా బోధన జరగాలని, మార్కులపై పర్యవేక్షించాలని సూచించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఒకసారి ఐఐటి హైదరాబాద్ టూర్ తీసుకువెళ్లాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కలిసిన కలెక్టర్ వారికి ఫిజిక్స్ లోని పలు అంశాలపై వారి సామర్థ్యాలను తెలుసుకునేందుకు ప్రశ్నలను అడిగారు. అనంతరం చురుగ్గా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. బట్టి పట్టే విధానంలో కాకుండా ఫార్ములా ఆధారంగా విద్యార్థులు చదువు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. ప్రిన్సిపల్ సరస్వతి, అధ్యాపకులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా త్వరితగతిన చర్యలు చేపట్టాలి

– డిజిటల్ లైబ్రరీ సేవలను వినియోగించుకోవాలి – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మర్రికుంట చెరువు బండ్ ను సందర్శించి అక్కడ నుంచి నీటి ప్రవాహ మార్గాలను, పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు, అధికారులతో మాట్లాడి కాల్వ ప్రవహించే మార్గాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా కాలువ నిర్మాణం చేపట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

డిజిటల్ లైబ్రరీ సేవలను వినియోగించుకోవాలి : కలెక్టర్ జిల్లాలోని నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ గ్రంథాలయానికి వచ్చిన పాఠకులకు పలు సూచనలు చేశారు. డిజిటల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సేవల గురించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ గ్రంథాలయం ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు కావాల్సిన అన్ని రకాల సమాచారం, దినపత్రికలు, ఆన్లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని వీటిని ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయం భవనం మొదటి అంతస్తు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. భవన నిర్మాణ విషయంలో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, సాయి, ఇంజనీరింగ్ అధికారులు, స్థానికులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చదువుకు సమస్యలు అడ్డుకాకూడదు: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్





**గద్వాల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** బలవంతంగా కాకుండా,ఇష్టంగా చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో 10వ,తరగతి విద్యార్థులకు లక్ష్య నిర్దేషము,జీవన నైపుణ్యాలపై ప్రేరణ తరగతులను సైకాలజిస్ట్ మరియు మోటివేటర్ తో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, చదువుకు సమస్యలు అడ్డుకాకూడదని, సమస్యలన్నింటిని పక్కనపెట్టి కష్టమైనప్పటికీ ఇష్టంగా చదివి విజయం సాధించాలన్నారు. గతంలో తను కూడా ఇంజనీరింగ్ చదువు పూర్తి చేసినప్పటికిని, ఇతరులతో ప్రేరణ పొంది ఐఏఎస్ కాగలిగానున్నారు. జీవితంలో చదువు చాలా ముఖ్యమైనదని, చదువులను నిర్లక్ష్యం చేసి చాలా మంది విద్యార్థులు పాఠశాలలకు సక్రమంగా హాజరు కాకుండా పత్తి చేన్లలో పనులకు వెళ్తుండడం గమనించడం జరిగిందిని,హాజరు శాతం తగ్గిపోవడం వల్ల 10వ,తరగతిలో ఆశించినంతగా ఫలితాలు రావడం లేదన్నారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో 26వ స్థానం సాధించినప్పటికిని, ఈసారి విద్యార్థులు జిల్లాలో 100 శాతం ఫలితాలు సాధించాలానే లక్ష్యంతో రెండు సెషన్లలో ప్రేరణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు 10వ,తరగతి చాలా ముఖ్యమైనదని, పాఠశాలలకు గైర్హాజరు కాకుండా 10/10 మార్పులు సాధించి భవిష్యత్తులో డాక్టర్లు,ఇంజనీర్లు, ఐఏఎస్ లు అవ్వాలని సూచించారు. గత సంవత్సరం జిల్లాలో పదవ తరగతిలో 92 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని,ఈ విద్యా సంవత్సరంలో వందకు వంద శాతం ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. విద్యారంగంలో జిల్లాకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు లభించే విధంగా మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మోటివేటర్ శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

### కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో జరిగిన
### “ఫ్రైడే -డ్రైడే”కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి
# మొక్కలు నాటిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి



**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్‌లో శుక్రవారం “ఫ్రైడే-డ్రైడే” కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. హాస్టల్ ప్రాంగణం, వాటర్ ట్యాంక్ లు గదులు, భోజనశాల, పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ విద్యార్థులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఎక్కడా నీరు నిలువకుండా చూసుకోవడం, పనికిరాని చెత్తను తొలగించడం, పిచ్చి మొక్కలను తొలగించడానికి రసాయన మందులు పిచికారీ చేయడం వంటి పనులను నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ %-% విద్యార్థుల ఆరోగ్య రక్షణ, శుభ్రమైన వాతావరణం కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని వర్కర్స్ క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. అయితే పరిశుభ్రత ఒక్క రోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. “శుభ్రతను పాటించడం ద్వారా సగం రోగాలకు దూరంగా ఉండగలుగుతాం. ఆరోగ్యవంతమైన శరీరం ఉంటేనే చదువులో, క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచగలుగుతాం” అని ఆయన పేర్కొన్నారు. తరువాత ఆయన విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరించారు. హాస్టల్ పరిసరాల్లో పచ్చదనం పెరిగితే వాతావరణం హాయిగా మారి, విద్యార్థులకు చదువుకు అనువైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వర్కర్స్ నరేష్, ఆంజనేయులు చురుకుగా పాల్గొని, విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు కూడా ఆసక్తిగా సహకరించడంతో హాస్టల్ ఆవరణం మరింత అందంగా మారింది.

# శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి శ్రీకారం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని బీసీ కాలనీలో నిర్మాణం చేసే శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి సిల్ఫీ పాండుకు శుక్రవారం మూడు లక్షల రూపాయల నగదును చెల్లించి గుడి నిర్మాణానికి శ్రీకారం చేశారు. శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో గుడి నిర్మాణ పై అఖిలపక్ష నాయకులు చర్చించి త్వరగా గుడి నిర్మాణం పూర్తి చేయుటకుఅందరుసహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బి.కొండయ్య, లక్ష్మారెడ్డి, పి.నరసింహ గౌడ్, రాజుల ఆశిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, నీలప్ప, చిన్న హనుమంతు, కావలి వెంకటేశ్, సత్యనారాయణ గౌడ్, వల్లంపల్లి లక్ష్మణ్, జుట్ల శంకర్, అంబదాస్, మిఠాయి రమేష్, కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఉచిత హియరింగ్ క్యాంప్

– డాక్టర్ ప్రశాంతి

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని ప్రశాంతి స్పీచ్ %ం% హియరింగ్ క్లినిక్ (హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ నల్లవెల్లి రోడ్డులో) నేడు (శనివారం) ఉచిత స్పీచ్ %ం% హియరింగ్ ఉచిత క్యాపును నిర్వహిస్తున్నామని క్యాపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు నిర్వాహకులు డా.ప్రశాంతి కందుకూరి సీనియర్ ఆడియాలజిస్ట్,స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్ట్ ఒక ప్రకటనలో తెలిపారు.క్యాంపులో చిన్న పిల్లల్లో వినికిడి, మాటలు సరిగ్గా రాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉదయం 10:0 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు క్యాంప్ నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ వచ్చే వారు 9059603754 - 8555919530 నెంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదుచేసుకోవాలని కోరారు.

# పచ్చదనం, పరిశుభ్రత అందరి బాధ్యత

– యంఈఓ బలరాం – కాంప్లెక్స్ హెచ్‌యం నాగేంద్రమ్మ




**దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో పచ్చదనం, పరిశుభ్రతను పెంచేందుకు ప్రతి ఒక్క విద్యార్థి తమ వంతుగా మొక్కలు నాటి వాటిని సం రక్షించాలని దేవరకద్ర మండల విద్యాధికారి పి.బలరాం, దేవరకద్ర బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్ యం కె.నాగేంద్రమ్మ లు పిలుపు నిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పచ్చదనం – పరిశుభ్రత – ఆరోగ్యం – పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన నినాదాల కరదీపిక ను జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ అధ్యక్షతన శుక్రవారం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యం ఈ ఓ బలరాం, కాంప్లెక్స్ హెచ్ యం నాగేంద్రమ్మ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ చదువులో రాణించేందుకు ముందుగా ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని కోరారు. ముఖ్యంగా పచ్చదనం, పరిశుభ్రత ను పెంచేందుకు విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత ను కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, ఆశ్ర ఖాద్రి, కావాలి సుజాత, శ్రీకాంత్ యాదవ్, ఎ.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలి

– జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

**గద్వాల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శుక్రవారం గద్వాల మున్సిపల్ పరిధిలోని జమ్మిచెడు కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు.ఇంటి నిర్మాణం పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డులో ఇందిరమ్మ ఇండ్లు మొత్తం 05 మంజూరు కాగా, పనులన్నీ వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా వారికి అవసరమైన ఇసుక మట్టి అందించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.లబ్ధిదారులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇళ్లను నిర్మించడానికి అవసరమైన సలహాలు ఇవ్వాలన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వ నిధులను ఎప్పటికప్పుడు డబ్బులు వారి ఖాతాకు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు. టెక్నికల్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ,పనులను పూర్తి చేసే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు,డిఈ కాశీనాథ్,ఏఈ ప్రకాష్,మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ తదితరులు హాజరైనారు.



### వెంకటగిరి గ్రామంలో
# వీధి లైట్లు ఏర్పాటు చేయాలి



**దేవరకద్ర సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి** నియోజవర్గ పరిధిలో కౌకుంట్ల మండల పరిధిలోని వెంకటగిరి గ్రామంలో వీధి లైట్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అందుకు అధికారులు వెంటనే వీధిలైట్లను ఏర్పాటు చేయాలని శుక్రవారం గ్రామస్తులు ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. అలాగే గ్రామంలో వీధి కుక్కల బెడద కూడా ఎక్కువగా ఉన్నదని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేసి వీధి కుక్కలను మున్సిపాలిటీ వారికి అప్పగించాలని ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున ఆయన 4వ డివిజన్ జ్యోతి బసు నగర్, 53వ డివిజన్ సరస్వతి నగర్‌లలో రూ. 92.50 లక్షలతో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు పాదయాత్రలో ప్రజలు చూపిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, ఇప్పటివరకు ఇచ్చిన హామీలలో 80 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. శంకుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. గతంలో వర్షాకాలం వస్తే వరద సమస్యలు తీవ్రంగా ఉండేవని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వాటిని అధిగమించగలిగామని తెలిపారు. ఇకపై పశ్చిమ నియోజకవర్గం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, జిల్లా ఆర్టిఏ మెంబర్ పల్లకొండ సతీష్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, ఎర్రం మహేందర్, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, బాబాయ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుకి ఆర్థిక అందించిన సహోద్యోగులు



**హన్మకొండ 12 సెప్టెంబర్ ప్రజాజ్యోతి :** హన్మకొండ ట్రాఫిక్ విభాగంలో హోమ్‌గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సతీమణి ఇటీవల అనారోగ్యానికి గురైన స్థానిక హాస్పటల్ నందు చికిత్స కొద్ది రోజుల క్రితం మరణించడంతో పాటు వైద్య ఖర్చుఅధికమవడంతో హోంగార్డ్ శ్రీనివాస్ ఆర్థికంగా భారం కావడంతో తన వంతు సహకారం అందించిన ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ సీత రెడ్డి పిలుపునందుకొని ట్రాఫిక్ సిబ్బంది తన వంతు సహకారంగా జమచేసిన 72వేల రూపాయలకు ఫిక్స్ డిపాజిట్ పత్రాలను ట్రాఫిక్ ఏసీపీ సత్య నారాయణ చేతుల మీదుగా శ్రీనివాస్ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద హోమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం అదించిన ట్రాఫిక్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్ స్పెక్టర్ సీతారెడ్డి,ఎస్. ఐలు కొమురెల్లి, ఫసిద్దీన్, విజయ్ కుమార్‌తో ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదన్నపేటలో ఆర్టీసీ బస్సు కోసం రాస్తారోకో



**కమలాపూర్, సెప్టెంబర్-12(ప్రజాజ్యోతి) :** గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మాదన్నపేట గ్రామస్తులు, మహిళా సంఘాలు ఈరోజు రాస్తారోకో చేపట్టారు. కత్తి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, మహిళా సంఘాలు రహదారిపైకి దిగడంతో కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు తరచూ ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి స్కూళ్లు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, వర్షాకాలంలో మరింత ఇబ్బందులు ఎక్కువ అవుతున్నాయని వాపోయారు. గ్రామం నుంచి సమీప పట్టణాలకు వెళ్లడానికి బస్సు లేకపోవడంతో ఆటో, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. కత్తి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, గతంలో కూడా పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గ్రామ ప్రజల గోడు విని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాని పక్షంలో మరింత తీవ్రమైన ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు.

## డీజే నిర్వాహకులకు 50 వేలు జరిమానా

**ఆత్మకూరు, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని, అనుమతి లేకుండా డీజేలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినప్పటికి నిబంధనలు అతిక్రమించి ఆత్మకూరు లో డీజేలు నిర్వహించిన వారిపై ఆత్మకూరు పోలీసులు చర్యలు తీసుకున్నారు. సిఐ సంతోష్ మాట్లాడుతూ.. ఆత్మకూరు మండల కేంద్రంలో పోలీస్ వారి నిబంధనలకు వ్యతిరేకంగా వినాయక నిమజ్జనం పేరుతో డిజే లు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అట్టి డిజే బాక్సులను, వాహనాలను అదుపులోకి తీసుకొని ఆత్మకూరు తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఒక్కొక్కరికి 10వేల చొప్పున 50వేల రూపాయల జరిమానా విధించినట్టు తెలిపారు.

## పిడుగుపాటుతో దుక్కిటేద్దు మృతి



**నడికూడ, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి) :** నడికూడ మండలంలోని కౌకొండ గ్రామంలో గురువారం సాయంత్రం వచ్చిన వర్షం సమయంలో గ్రామానికి చెందిన ఓదెల భాస్కర్‌కు చెందిన దుక్కిటేద్దు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఈ దుక్కిటేద్దు విలువ సుమారు రూ. 95,000 ఉంటుందని తెలిపారు. మరో ఎద్దు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. అంతేకాకుండా, పిడుగుపాటుతో భాస్కర్ ఇంటిలోని విద్యుత్ బోర్డులు, ఫ్యాన్లు సహా పలు ఎలక్ట్రానిక్ సామగ్రి పూర్తిగా దెబ్బతిన్నట్లు సమాచారం.

# పీవీ విజ్ఞాన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ - వంగరలోని పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

- హనుమకొండ: పీవీ విజ్ఞాన కేంద్రంలో మిగిలిన అభివృద్ధి పనులను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష




**హన్మకొండ 12 సెప్టెంబర్ ప్రజాజ్యోతి :** హనుమకొండ జిల్లామాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విజ్ఞాన కేంద్రంలో ఫోటో గ్యాలరీ, సిసి రోడ్ నిర్మాణ పనులు, ల్యాండ్ స్కేపింగ్ పనులు, ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి పర్యాటకశాఖ డిఈ ధనరాజ్, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీవీ విజ్ఞాన కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విజ్ఞాన కేంద్రానికి సంబంధించిన అన్ని అభివృద్ధి పనులు తప్పనిసరిగా శనివారం నాటికి పూర్తి కావాలన్నారు. మిగిలిన పనులలో ఫర్నిచర్, గ్లాస్ ఫిక్సింగ్, పెయింటింగ్, ప్లాంటేషన్, తదితర పనులు వేగంగా శనివారం నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, పర్యాటకశాఖ ఏటీవో సూర్య కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తిలో యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు, ధర్నా రాస్తా రోకో

- మద్దతు పలికిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు - కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు

- హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. - మాజీ మంత్రి దయకర్ రావు అరెస్ట్, పోలీస్ స్టేషన్‌కు తరలింపు








**రాయపర్తి, సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల రైతులు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పైన ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించడం లేదని దీంతో తమ పోలాలన్నీ యూరియా కొరతతో రోగాల బారిన పడుతున్నాయి అని యూరియా ఇవ్వలేని దద్దమ్మ సీఎం డౌన్.. డౌన్ అని నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేశారు. దీంతో రోడ్డు పైన వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. తీవ్ర ఉధృత వాతావరణం మండల కేంద్రంలో నెలకొంది.ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు మద్దతు పలికారు. కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానలతో గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం చెందిందన్నారు. గ్రామాలలో గతంలో సాగునీరు అందించక జాప్యం చేసిందని దీంతో సీఎం ఇల్లు ముట్టడి చేస్తామని తెలుపడంతో వెంటనే కాలువల ద్వారా సాగునీటిని అందించారని అన్నారు. సకాలంలో రైతుబంధు, రుణమాఫీ, బోనస్ డబ్బులు అందించక రైతులను గోస పెడుతున్నది అన్నారు. కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. యూరియా కోసం భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులతో తెల్లవారు జామున లేచి రైతులు క్యూ లైన్ లలో నిల్చున్న ఒక బస్తా కూడా దొరకడం లేదని ఆయన అన్నారు. తెల్లవారుజామున లేస్తే పొలాలలో ఉండకుండా యురియా కోసం విక్రయ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారని ఎద్దేవాచేశారు. తాము అధికారంలో ఉన్న పది సంవత్సరాలు రైతులకు సరైన టైంలో ఎరువులు పురుగు మందులను అందజేయడం జరిగిందన్నరూ. రైతులను గోస పెడుతున్న ప్రభుత్వం మన లేదని అన్నారు. యూరియా కోసం ప్రభుత్వం కాకమ్మ కథలు చెబుతున్నదని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగితే కేంద్ర ప్రభుత్వం అని దాటవేస్తున్నదని అన్నారు. బిజెపి కాంగ్రెస్ రెండు ప్రజలను గోసపెడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు కావలసినంత ఎరువులు అందుబాటులో ఉంచి వ్యవసాయాన్ని పండుగ చేయాలని కోరారు. మండల కేంద్రంలో రైతుల నినాదాలతో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడడంతో పోలీసులు మాజీమంత్రి దయాకర్ రావును అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా రైతులు కార్యకర్తలు అడ్డుకోవడంతో తీవ్ర యుద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# మా రోడ్లను బాగు చేయండి









**నర్సంపేట, సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డ్ శాంతినగర్ కాటమయ్య గుడి వాసులము. గత కొంతకాలంగా మా కాలనీ రహదారి పరిస్థితి తీవ్రంగా దెబ్బతింది. ప్రస్తుతం రహదారి మట్టిరోడ్డు రూపంలో ఉండటమే కాకుండా, పెద్ద పెద్ద గుంతలు పడి నడవడానికి నరకయాత్రలా మారింది.ప్రత్యేకించి వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లలు ఈ రోడ్డుపై నడవడానికి, ప్రయాణం చేయడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.

ఎన్నోసార్లు వాహనాలు జారి కిందపడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు కిందపడిన సందర్భాలు కూడా అనేకం. ఈ పరిస్థితుల వలన ప్రజలు ప్రతిరోజూ నరకయాతన అనుభవిస్తున్నారు. పలుమార్లు అధికారులను సంప్రదించి, సీసీ రోడ్డుకు మంజూరు చేయమని విన్నవించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల సమస్యలపై అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరం.

**లారీలు-మరింత ఇబ్బంది :** ఇటీవలి కాలంలో ఈ రోడ్డుపై భారీ లారీలు తరచుగా రాకపోకలు చేయడం వల్ల గుంతలు మరింత పెద్దవిగా మారాయి. రహదారి మొత్తం దెబ్బతిని, పాదచారులకు, వాహనదారులకు ప్రాణాపాయ పరిస్థితి నెలకొంది. ఈ దుర్వినియోగం వలన రోడ్డు పూర్తిగా నరకానికి దారుల వలె మారిపోయింది.

**ఏడో వార్డు ప్రజల డిమాండ్లు :** వెంటనే గుంతలను పూర్చి, రోడ్డును ఉపయోగానికి తగిన విధంగా మార్చాలి,ప్రజల అనేక విన్నపాల ప్రకారం, సీసీ రోడ్డు మంజూరు చేసి పనులు వెంటనే ప్రారంభించాలి.

వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లల రక్షణ దృష్ట్యా రహదారి మరమ్మత్తు అత్యవసరమని అధికారులు గుర్తించాలి. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ఏడవ వార్డు ప్రజల సమస్యను పరిష్కరించి, శాంతినగర్ కాటమయ్య గుడి రోడ్డు ప్రజలకి ఊరట కల్పించాలని కోరుకుంటున్నారు.

# ప్రైవేటు పాఠశాలల నిర్బంధ వసూళ్లు



**నర్సంపేట, సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** నర్సంపేట లోని పలు ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల పేరుతో నిర్బంధ వసూళ్లు చేపడుతున్నాయి. వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసుకొని ఫీజు చెల్లించకపోతే ఇంటి వద్ద దించేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాయి. వ్యాన్ లోకి పిల్లలను ఎక్కనీయకుండా దించి వేస్తుండటంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్య హక్కు చట్టానికి వ్యతిరేకంగా నిబంధనలను తుంగలో తొక్కుతూ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు కోరుతున్నారు. అధిక ఫీజులతో మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని, ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిర్బంధ వసూళ్లు ఇతర సమస్యలు :**

ఇష్టానుసారంగా ఫీజుల పెంపు ప్రైవేటు పాఠశాలలు ఎటువంటి నియంత్రణ లేకుండా అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయి. యూనిఫాంలు,పుస్తకాల అమ్మకం, పాఠశాలల్లోనే యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను విక్రయిస్తూ అదనపు ఆదాయాన్ని పొందుతున్నాయి.

**మౌలిక సదుపాయాల కరువు :**

ఫీజులు వసూలు చేయడంలో చూపించే శ్రద్ధను మౌలిక సదుపాయాల కల్పనలో చూపడం లేదని, చాలా పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు కూడా లేవని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**నిబంధనలు పాటించకపోవడం :**

విద్యార్థి సంఘాలు ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.

**తల్లిదండ్రుల,విద్యార్థి సంఘాల ఆందోళన...:**

తమ పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎంతైనా ఖర్చు చేస్తారన్న బలహీనతను ఆసరాగా తీసుకుని పాఠశాలలు దోపిడీ చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని ఫీజుల నియంత్రణకు, నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ప్రభుత్వ వైఖరి :** ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై గత ఏడాది ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిందని, కానీ ఇప్పటివరకు ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదని వార్తలు వస్తున్నాయి.ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రైవేటు పాఠశాలలు ఈ ఏడాది కూడా ఫీజులు భారీగా పెంచాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సంక్షిప్తంగా, ప్రైవేటు పాఠశాలలు నిర్బంధ వసూళ్లకు పాల్పడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి డబ్బును దోచుకుంటున్నాయని, దీనిపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## 15న ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మడిపల్లి శ్యాంబాబు - భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోనీ ప్రెస్‌క్లబ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ విహెచ్ ఎస్ఎంఎస్‌పి అనుబంధ సంఘాల మండల కమిటీ సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశ ముఖ్య అతిథులుగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ, అంబాల చంద్రమౌళి మాదిగలు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకో కుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిలదీయడానికి ఈనెల 15వ తేదీన మహాదేవపూర్ మండల తాసిల్దార్ కార్యా లయాన్ని ముట్టడించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మహాదేవపూర్ మండలంలో ఉన్న టువంటి అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు విత్తంతులు బీడీ గీత నేత నూతన పెన్షన్ దరులందరూ పెద్ద ఎత్తున ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్, వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితులు, గ్రామ ప్రజలు,బంధువుల ఆర్థిక సాయం



**రేగొండ, సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని నాగుర్లపల్లి గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు కుంట దేవేందర్ రెడ్డి కొద్ది రోజుల క్రితం ఆక్సిడెంట్‌లో హఠాత్తుగా మరణించగా గ్రామ ప్రజలు,బాల్య మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు వివిధ గ్రామాలకు సంబంధించిన మిత్రులు(2,50,000)రెండు లక్షల యాభై వేయ్యిల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వడిజ రాజు, నల్ల భాస్కర్, మోరే ముఖేష్ రెడ్డి,కుంట తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో చర్చిపై దాడిని ఖండిస్తున్నాం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు చర్చిపై దాడి చేయడం సరైన పద్ధతి కాదని దుండగులు చేసిన పనిని పోలీస్ సిబ్బంది తక్షణమే షేధించి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశం అనీ అన్ని మతాలవారు కులాల వారు ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా జీవించే హక్కు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించారని ఇలాంటి శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీయాలని చూసే వారికి సరైన గుణపాఠం చెప్పాలని ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం, ఉపాధ్యక్షులు చింతకుంట రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలి

- ఎంపీడీవో శంకర్ నాయక్



**పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం రోజు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్టేజ్ లెవెల్ వారిగా పూర్తిచేయాలని నిబంధనల మేరకు 400-600చదరపు అడుగుల వరకు ఉండేలా నిర్మించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు. సిబ్బంది మేడిశెట్టి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### ఎంఎల్‌హెచ్‌పి, డాక్టర్ అశోక్ సస్పెన్షన్

ఆత్మకూరు, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం






ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామంలోని పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ అశోక్ విధులకు గైర్హాజరు కావడం, తరచూ విధులకు సమయానికి రాకపోవడం గమనించిన కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలని డీఎంహెచ్వోకు ఆదేశించారు. "విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోను" అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## ఘనంగా టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి): టౌన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి జన్మదిన



వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పార సీతయ్య జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి దోహదపడుతున్నారని వారు అన్నారు అదేవిధంగా క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ శుభాకాంక్షలు తెలియజేశారు స్థానిక ఉత్తం పద్మావతి నగర్ కమిటీ సభ్యులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు బాల్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్, చిలుకూరు మండల అధ్యక్షులు కిత వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పింద్రాసి హనుమంతరావు, పార్టీ టౌన్ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ,అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్స్ సైదా నాయక్, వీరారెడ్డి, సూర్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడపల్లి స్టాలిన్, సన్నీరు మురళి ,యాకూబ్ తుమాటి నాగిరెడ్డి ఎస్కే షరీఫ్ ఘన అశోక్ సత్యం గౌడ్ శేఖర్ భాగ్యరాజ్ ,వాడపల్లి గౌతం, బాలాజీ నాయక్, గోపి,సతీష్ కొంపెల్లి మంగయ్య వంగవీటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకులతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం

### కోదాడకు ఎక్కువ శాతం యూరియా వచ్చే విధంగా కృషి చేయాలి

కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి): కోదాడ నియోజకవర్గంలో అధిక శాతం రైతులు వరి పంట పండిస్తున్నందున యూరియా ఎక్కువగా సరఫరా అయ్యే విధంగా



అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అఖిలపక్ష నాయకులు వ్యవసాయ అధికారులును కోరారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లుతో సమావేశమై యూరియా కొరత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సమావేశమై చర్చించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొంతమంది నాయకులు యూరియాను డైవర్ట్ చేసి అక్రమ పద్ధతిలో తరలించుకుపోతున్నారని సూర్యాపేట జిల్లాకు తక్కువగా యూరియా సరఫరా అవుతున్నదని జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని అందరికీ సమానంగా పంపిణీ అయ్యే విధంగా చూడాలని కోరారు. డీలర్లు కూడా లాభా పేక్ష లేకుండా ప్రస్తుత తరుణంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి, ఏవో రజని, అఖిలపక్ష నాయకులు వరప్రసాద్ రెడ్డి, కనగాల నారాయణ, ఓరుగంటి ప్రభాకర్, వెల్లువోలు చిట్టిబాబు, రాధాకృష్ణ డీలర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

- నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన
- కలెక్టర్ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

చింతపల్లి సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి) ప్రజా సమస్యల పరిష్కారానికే మార్నింగ్ వాక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టమాని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు.ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వచ్చిన సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారించే విధంగా కృషి చేయాలనీ అధికారులకు సూచించారు.శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలోని వివిధ కాలనిలో మార్నింగ్ వాక్ కార్యక్రమని నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి



తెలుసుకున్నారు.కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా డ్రైనేజి సమస్య,సీసీ రోడ్ల నిర్మాణం,త్రాగు నీటి సమస్యతో పాటు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.దీంతో పాటు ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేవిందగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రజల వద్దకే వెళ్లి వారిని ఆప్యాయతంగా పలకరించి వాళ్ళు చెప్పే సమస్యలను వినడంతో పాటు వారికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాల గురించి వాళ్లకు అర్థమయ్యే విధంగా వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి పనులు చేస్తామన్నారు.తన ఐదేళ్ళ కాలంలో దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.దీంతోపాటు గతంలో ప్రాజెక్టులలో స్థిరనివాసంతో పాటు



భూములు కోల్పోయిన వారికి మండల కేంద్రంలోనీ ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు చేశారు.అయితే ఆదే ఆర్అండ్ఆర్ కాలనిలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైంన్లు,భూగర్భ డ్రైన్లకు శంకుస్థాపన చేశారు.కాలనిలో ఉన్న ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం హరిజనాపురం గ్రామంలోని ఓఆర్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి .గ్రామస్తులను గ్రామంలోని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట వివిధ శాఖలకు సంబంధిన అధికారులు సైతం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ కొండూరి పవన్ కుమార్,చింతపల్లి మాజీ సర్పంచి ముచ్చర్ల యాదగిరి,కాంగ్రెస్ నాయకులు ఎరుకల వెంకటయ్య, గుండ్లపల్లి నర్సింహా రెడ్డి,గిరి, కొండల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తిను పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేక పోరాటమే సీతారాం ఏచూరికి నిజమైన నివాళి: కల్లూరి మల్లేశం

ఆలేరు, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి): సామ్రాజ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే సీతారాం



ఏచూరి కి నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు.

సిపిఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆలేరు పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య భవనంలో సామ్రాజ్యవాదం ఎదురవుతున్న సవాళ్లు అనే అంశంపై సిపిఎం జిల్లా నాయకుడు ఎం.ఏ. ఇక్బాల్ అధ్యక్షతన సెమినార్ జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ధోరణి యుద్ధాల పేరుతో ప్రపంచాన్ని రక్తపాతం చేస్తూ ఆయుధాలను అమ్ముకుంటుందని, పాలస్తీనా, ఇరాన్, ఇజ్రాయిల్, రష్యా, యుక్రెయిన్ యుద్ధాల్లో వేలాది నిరపరాధులు బలి అవుతున్నారని అన్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ టారిఫ్‌ల పెంపుతో పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలను బలహీన పరుస్తున్నారని, భారత్‌పై 50% టారిఫ్‌ల వల్ల దేశ ప్రజలపై 2.60 లక్షల కోట్ల భారం పడుతుందని చెప్పారు. మోడీ ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గిన విదేశాంగ విధానం కారణంగా దేశం అనేక రంగాల్లో అధోగతి పాలవుతోందని విమర్శించారు. పాకిస్తాన్ విదేశాంగ మంత్రికి అమెరికా ఇచ్చిన రాచమర్యాదలు వారి అసలు స్వరూపాన్ని బయటపెట్టాయని అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి ఎప్పటికప్పుడు అమెరికన్ సామ్రాజ్యవాద విధానాలను ఎండగడుతూ, భారతదేశం దాని విషకౌగిలి నుండి దూరంగా ఉండాలని హెచ్చరించారని, సామ్రాజ్యవాదం, మతోన్మాదానికి వ్యతిరేక పోరాటమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని మల్లేశం అన్నారు. సమావేశానికి ముందు సీతారాం ఏచూరి చిత్రపటానికి




పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, నాయకులు మోరీగాడి రమేష్, జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, వడ్డే మాను బాలరాజు, ఘనగాని మల్లేశం, పిక్క గణేష్, చౌడబోయిన యాదగిరి, మోరీగాడి చంద్రశేఖర్, చేన్న రాజేష్, మొరిగాడి అజయ్, గ్యార భాస్కర్, గ్యార అశోక్, అంజయ్య, యాసారపు ప్రసాద్, బర్ల సిద్ధులు, పారుపల్లి సత్తయ్య, గొడుగు దాసు, దండు ఐలయ్య, ఎండి ఖలీల్, ఎండి మతిన్, ఘనగాని రాజు, ఘనగాని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ క్యాంపులో ప్రతిభ చాటిన ఆలేరు విద్యార్థులు

ఆలేరు, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి): వరంగల్ జిల్లా మమునూర్‌లోని పోలీసు శిక్షణ కళాశాలలో ఈ నెల రెండు నుంచి



జరుగుతున్న ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ జాతీయ సమైక్యత శిబిరంలో ఆలేరు ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి శుక్రవారం బహుమతులు అందుకున్నారు. బీహార్, జార ండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్న ఈ శిబిరంలో వివిధ సాంస్కృతిక, క్రీడా, సాహిత్య పోటీలు నిర్వహించారు. రాష్ట్రాల సంస్కృతి, భాషలు, ఆచారాలు, వంటకాలు, జీవనశైలి పరస్పరం పంచుకోవడం ద్వారా ఒకటే భారత్ అనే భావనను బలపరచడం లక్ష్యమని బహుమతి ప్రధానోత్సవంలో క్యాంప్ డిప్యూటీ కమాండెంట్ కల్నల్ ఎస్.ఎస్. రామదురై తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన శ్రేణిక, శ్రీజ, వెన్నెల, దేవిక, అర్చన, (ఆరవ విద్యార్థి పేరు)లను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో శిక్షణాధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, క్యాంప్ అడ్జుడెంట్ డాక్టర్ కెప్టెన్ ఎం. సదానందం, ఫస్ట్ ఆఫీసర్ దూడల వెంకటేష్, ఎన్సిసి అధికారులు గణేష్, రవి, అంజయ్య, సజని కుమారి, సరిత, కమల్ కిషోర్, కల్పనా సింగ్, అలాగే ఆర్మీ అధికారులు సందీప్ పాటిల్, అజిత్ కదం, ప్రేమ్ చౌరాసియా, దీపక్, గణేష్, ప్రవీణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి ): తెలుగు నేలపై జన్మించిన సిపిఐ ( ఎం) పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని



నార్కట్పల్లి బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు మాట్లాడుతూ.. ఢిల్లీ జేఎన్టీయూ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా, కేంద్ర కమిటీ,సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు, మధ్యతరగతి ప్రజల తరపున అనేక ఉద్యమాలు పోరాటాలు ఆయన చేశారని తెలిపారు. అంతర్జాతీయ కమ్యూనిస్టుల ఐక్యత కోసం కృషి చేసిన ఏచూరి ఆశయాలు కొనసాగించడానికి మనమందరం పనిచేయడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కట్ట రామచంద్రం, అర్థం శ్రీనివాసులు, మిరియాల రాములు, దండు శంకరయ్య, శ్రీను, శంకర్, గోపి, నరేష్, యాదయ్య, మాధగోని సైదులు, బొంగు లింగయ్య పాల్గొన్నారు.

## యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం

### కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రైతులకు తీరని నష్టం

### కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగల నారాయణ

కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి): రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు. శు



క్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ముందు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారిందని సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన రైతులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు, రామారావు, రాధాకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్ర చారి, వరప్రసాద్, లక్ష్మయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రియా పెయింట్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు

భువనగిరి,సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో,స్థానిక



జగదేపూర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రియా పెయింట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్.ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో యజ మానులకు శుభాకాం క్షలు తెలిపారు.ఈసందర్భంగా వారు,మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు నూతన షాపును ఆదరిం చాలని, అదేవిధంగా నాణ్యమైన పెయింట్ ని ఇతర వస్తువులను, సరసమైన ధరలకు అందించి ప్రజల మన్ననలు,పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాపు యజమానులు విశాల్ కుమార్ పాండే,మహ్మద్ భాయ్,రమేష్ నాయక్ రియా పాండే, శారద పాండే,శానూర్ ఇస్తియాక్ అహ్మద్ అశోక్,శ్రీనివాస్ వసీం రషీద్ త ది త ర ు ల ు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్ ను సన్మానించిన వేమూరి

మునగాల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి) : మునగాల మండలం నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ తన నివాసంలో ఆటోడ్రైవర్ కొల్లూరి వెంకటేశ్వర్లుకు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గత కొద్ది కాలం క్రితం కోదాడలో ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఆటోను ఒక మహిళ ఎక్కి తన గమ్యస్థానంలో దిగి వెళ్లిపోయారు. ఆ సమయంలో ఆమె తన వాహనంలో మరిచిపోయిన నగదును గుర్తించిన వెంకటేశ్వరరావు ఆ మహిళకు



అందజేసిగా పలువురు అభినందించిన విషయం తెలిసినదే. ఆ మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన వెంకటేశ్వర్లును వేమూరి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వేమూరి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న సామాన్య కుటుంబానికి చెందిన వ్యక్తి అయిన ఇతరుల సొమ్ముకు ఆశపడకుండా తన కష్టంతో సంపాదించి నా సొమ్ముతోనే బ్రతకాలి అన్న వెంకటేశ్వర్లు లాంటి వారి మీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ లక్ష్మయ్య ,చెరువుపల్లి లింగయ్య, వీరబోయిన వీరస్వామి, వేముల రామయ్య ,బొమ్మ ఎలమంచియ్య, బుద్ధి సాయి, అల్లి వెంకటేష్, తోటగిరి, ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక




మోర్తాడ్ సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి ) మోర్తాడ్ లోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జరిగిన పోటీలో మంచి ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థినీలు నందిని నవీన స్వప్న లు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసారని తెలిపారు. ఈనెల 13 నుండి రెండు రోజుల పాటు జనగాం జిల్లా జాఫర్గడ్ లో జరిగే 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలలో నిజామాబాద్ జిల్లా జట్టు తరపున పాల్గొంటారని వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థినీలను ఉపాధ్యాయులు అభినందించారు.

# బేస్మెంట్ దగ్గరే ఆగిన అదనపు గదులు

- మేస్త్రి కోసం ఎదురు చూపు



కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం కొనసాంద్రం గ్రామం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్మాణం లో వున్న అదనపు గదులు బేసుమేట్ వరకు వచ్చి ఆగి పోయినట్లు తెలుస్తోంది.పిఎం శ్రీ క్రింద మంజూరు ఐన అదనపు గదుల నిర్మాణం కోసం ప్రభుత్వం 32 లక్షలు మంజూరు చేయగా, అందులో 10 లక్షలు డ్రా చేసి నట్లు తెలుస్తోంది.గదుల నిర్మాణం కు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కాంట్రాక్టర్ గా బేస్మెంట్ పూర్తి చేశారు. నిర్మాణం లో నాణ్యత లోపించి నట్లు తెలుస్తోంది. బేస్మెంట్ వరకు కొలతలు చేసి ఐదు లక్షలు వరకు మేస్త్రి కి ఇచ్చి నట్లు వినికిడి. కాగా బేస్మెంట్ వద్ద ఆగి నిర్మాణం జరగడం లేదు. సంబంధిత ఏఈ కొలతలు చేసి మేస్త్రి కి ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయని అడుగగా నిర్మాణం చేసే మేస్త్రి ఊరిలో లేకపోవడం తో పనులు జరగడం లేదని, ఏఇ చేపినట్లే కొలతల ప్రకారం ఖర్చు చేశామని . మేస్త్రి రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆగి పోయిన పనులను తొందరగా చేస్తామని ఏ ఇ అన్నారు. ఎలాంటి అక్రమలు జరగలేవన్నారు.

# కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన

కమ్మర్ పల్లి సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు కమ్మర్ పల్లి మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాం నిర్వహించారు.గ్రామంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి నేరాలను అరికట్టడంలో, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంలో సీసీటీవీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి వీధి, ప్రధాన చౌరస్తాలు, పబ్లిక్ ప్రదేశాల్లో సీసీటీవీ వ్యవస్థ ఏర్పాటు చేస్తే గ్రామంలో భద్రతా వాతావరణం నెలకొంటుందని అవగాహన కల్పించారు. స్థానిక ప్రజలు,వ్యాపార వర్గాలు, పోలీస్ సూచనలను శ్రద్ధగా విన్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ అధికారులు కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజల సహకారంతోనే నేర నియంత్రణ సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ భద్రతా చర్యల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది బద్రి,గణపతి, వెంకటేశ్వర్లు,సంతోష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



మోర్తాడ్ సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి ) నిజామాబాదు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన గాండ్ల రాజశేఖర్ ను మోర్తాడ్ బాలికల ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఉన్నత పాఠశాల లో ఫిజిక్స్ గణితంకు సంబందించిన మూడు మండలాల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం జరిగింది. భోజన విరామ సమయంలో జిల్లా స్థాయిలో ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయునిగ సన్మానం పొందిన ఎర్గట్ల ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సైన్స్ రిసార్స్ పర్సన్ రాజశేఖర్ ను ఉపాధ్యాయులు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ కాంప్లెక్స్ కార్యదర్శి రవీందర్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హసకొత్తూర్ గ్రామంలో తాగునీటి కొరత



కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం హాస కొత్తూరు గ్రామంలో ఎస్ సి కాలనీలో కరెంటు లేక చాలా రోజుల నుండి బోర్ నడవక కాలనీ వాసులు నీళ్ల కోసం ఇబ్బంది లు ఎదురుకొన్నారు. రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డికి ఈ విషయం చెప్పగానే తక్షణమే చర్యలు తీసుకొని త్రీ ఫేస్ కరెంటు ఇప్పించి 12 గంటల లోపే పని చేయించి నందుకు కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కలనివాసులు రుణపడి ఉంటాము అని తెలిపారు. ఎస్ఈ, రవీందర్, సబ్ ఇంజనీర్ హమీద్, లైన్మెన్ అశోక్, విజయ విద్యుత్ అధికారులకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

# ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన వైద్యులు




ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 12 ఇందల్వాయి మండలపరిధిలో గౌరారం ఉపకేంద్రం లోని డోంకల్ గ్రామంలో సూ%స్త్రజ బఎ%ర్య ఆరోగ్య సంస్థ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆరోగ్య శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఇందలవాయి వైద్యాధికారిని డాక్టర్ షారోన్ షైనీ క్రిస్టినా రోగులందరిని పరీక్షించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ శిబిరంలో జ్వరము దగ్గు జలుబు కీళ్ల నొప్పులు తో బాధపడుతున్న రోగులందరికీ చికిత్స అందించడం జరిగింది. 15 మందికి తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగింది. పదిమందికి డెంగ్యూ పరీక్ష నిర్వహించడం జరిగింది. అందరికీ నెగిటివ్ రావడం జరిగింది. ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని గ్రామ కార్యదర్శి రాములకు ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయాలని దోమలు లార్వా వృద్ధి చెందకుండా టెమో ఫాస్ స్ప్రే చేయాలని తెలిపారు. దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ సూర్య ఆరోగ్య సంస్థ కోఆర్డినేటర్ వినోద్, ఎంఎల్ హెచ్పి లు కీర్తన,మలేహా, సుచరిత, గ్రామ కార్యదర్శి రాములు, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి ఆశా కార్యకర్తలు రజిత,డొంకల్ లక్ష్మి గౌరారం లక్ష్మీలు పాల్గొన్నారు.

## వార్తలు రాయడమే నేరమా వార్తలు

# పెడితే పార్సనల్ టార్గెట్ చేస్తున్న మట్కా, బెల్టు షాప్ ఏజెంట్లు



బాల్కొండ ఆర్.సి సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి నిజామాబాదు జిల్లా బాల్కొండ నియోజకవర్గం, భీమ్ గల్ మండలం బాబాపూర్ గ్రమంలో నాయొక్క షాప్ లో మంట పెట్టిన వారిని శిక్షించాలని ఈ రోజు భీమ్ గల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది. నేను సదాశివ్, భారతి ఛానల్‌లో రిపోర్టర్‌గా పని చేస్తున్నాను. నాది బాబాపూర్ గ్రామంలో ఉన్న ఒల్ సెల్ షాప్ డీలర్ షాప్. నా షాప్ గ్రామ ప్రధాన రోడ్డుకు ఆనుకొని ఉంది. తేదీ 11/09/2025 న రాత్రి సుమారు 2 గంటల సమయంలో, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నా షాప్‌కు నిప్పంటించి పారిపోయారు. దీని వల్ల నాకు ఆర్థికంగా మరియు మానసికంగా తీవ్రమైన నష్టం కలిగింది. అలాగే, , నేను భీమ్ గల్ మట్కా పై న్యూస్ కవర్ చేయడం వల్ల వార్త ను చుసిన అధికారులు మట్కా ఏజెంట్ల పై చర్యలు తీసుకోని పలువురి పై కేసులు నమోదు చేశారు.కేసుల అయినందున వార్త పెట్టినందుకు బాబాపూర్ గ్రామానికి చెందిన నరేష్ %౦%/0పోషన్న నన్ను గత కొన్ని నెలల నుండి కక్షతో వేధిస్తూ, హాని చేయాలని ప్రయత్నిస్తున్నాడు. 10/9/2025 నాడు అక్రమంగ మద్యం అమ్ముతున్న కేసులో అరెస్ట్ చేశారు, అదికూడా నేనే చేశానని నేను కవర్ చేసినందుకు, నాపై కక్ష గట్టి జంగిటి నరేష్ అనేవ్యక్తి ఈ దాడికి కారణంగా ఉండొచ్చని నేను అనుమానిస్తున్నాను. అందువల్ల, నాపై జరిగిన ఈ ఘటనపై తగిన విచారణ చేసి, నిప్పు పెట్టిన వారిని గుర్తించి, సరైన చట్టపరమైన చర్యలు తీసుకునేలాఉన్నతధికారులు లను, జిల్లా సీపీ ని కోరుకుంటున్నాను.

## గాంధీ భవన్ ముట్టడి మున్నూరు కాపు

# రాష్ట్ర యువత కార్యదర్శి: డోంగ్లి శ్రీనివాస్




బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) మున్నూరు కాపులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ చలో గాంధీభవన్ అనే నినాదంతో గాంధీభవన్ ముట్టడి చేయడం జరిగింది . రాష్ట్రంలో మున్నూరు కాపులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగడుతూ..మునురుకాపు కార్పొరేషన్కు 2000 కోట్లు నిధులు ప్రకటించాలని అలాగే కార్పొరేషన్ యొక్క విధి విధానాలను తెలపాలని మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలని గాంధీభవన్ ముట్టడించామని మా డిమాండ్లను తెలియచెప్తామని వెళితే అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పోలీస్ సర్కారు అక్రమంగా అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగిందన్నారు, ఈ అరెస్టులకు భయపడేది లేదని న్యాయం జరగకపోతే ఎక్కడ వరకు అయినా వెళ్తామని హెచ్చరించారు.

## పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి

# రోడ్డును పరిశీలించిన మంత్రి సీతక్క

కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలో క్రిందటి నెలలో కురిసినటువంటి భారీ వర్షాలకు గాను రోడ్లకు భారీ నష్టం జరిగినందున రోడ్ల పునరుద్ధరణ లో భాగంగా శుక్రవారం జరిగినటువంటి తనిఖీ లో పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డును పరిశీలించిన పిఆర్ మంత్రి సీతక్క గవర్నమెంట్ అడ్వైజర్ షబ్బీర్ అలీ మరియు సి ఈ పి ఆర్ సమత.ఇందులో భాగంగా పి ఆర్ ఈ ఈ దుర్గాప్రసాద్ డిప్యూటీ ఈ ఈ స్వామి దాసు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల రాస్తారోకో



కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి ఓవైపు వరి పంటకు వేయాల్సిన యూరియా సమయం దాటి పోతుంటే మరోవైపు యూరియా దొరకకపోవడంతో ఆగ్రహించిన రైతన్నలు కామారెడ్డి-గుండారం రోడ్డెక్కి రాస్తారోకో నిర్వహించారు. కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి లో యూరియా కోసం రెండు రోజులుగా ఎరువుల విక్రయ కేంద్రం చుట్టూ తిరుగుతున్నా యూరియా రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం యూరియా కోసం వెళ్లిన రైతులకు అధికారులు టోకెన్లు ఇచ్చి శుక్రవారం యూరియా వస్తుందని తిప్పి పంపించి వేశారు. తీరా శుక్రవారం ఉదయమే యూరియా కోసం వెళ్లగా చావు కబురు చల్లగా చెప్పినట్లుగా ఈరోజు యూరియా రాలేదని రేపు రావాలంటూ అధికారులు సూచించడంతో మరింత ఆగ్రహానికి గురయ్యారు. ఒకటి రెండు బస్తాల యూరియా కోసం రోజుల తరబడి తిప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా తెప్పించి అందజేయాలని కోరారు.

# ఇళ్లను త్వరగా నిర్మించుకునేలా ప్రోత్సహించాలి




కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కామారెడ్డి మండలం లోని చిన్నమల్లారెడ్డి గ్రామంలో వివిధ నిర్మాణ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇండ్లను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పూర్తి అవగాహన కల్పించారు. లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరాలతో పాటు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించారు. ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా ఇసుకను లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి, లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా తెచ్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్) సుభాష్, ఏ ఈ రాము తో పాటు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్పత్తి వృద్ధిలో యువత పాత్ర కీలకం



మోర్తాడ్ సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి ) భారతస్తుల జాతీయ ఉత్పత్తిల వృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి పెద్దన్న అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్ ముగింపు సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు ఆర్థిక విద్య మార్కెట్ పెట్టుబడులు వృద్ధిపట్ల అవగాహన కల్పించారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను మెయిల్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భూపతి సెక్యూరిటీ ట్రైనర్ డాక్టర్ ఎ బాలచంద్రం వి దశరథ్ అవంతి అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## సొంతింటి కెళ్లి మృత్యు ఒడిలోకి

# గుండె పోటుతో సీనియర్ జర్నలిస్ట్ మృతి

- అంతక్రియల్లో పలువురు నేతలు



ఇందల్వాయి మండల( ప్రజా జ్యోతి న్యూస్) సెప్టెంబర్, 12 ఇందల్వాయి. డిచ్పల్లి కేంద్రంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన. సీనియర్ జర్నలిస్ట్. లక్క పత్రి నారాయణ గత 30 ఏళ్లుగా పాత్రికేయ రంగం లో వివిధ పత్రికల్లో పని చేసి గురువారం తన స్వగ్రామమైన డిచ్ పల్లి మండలం లోని మిట్ట పల్లి గ్రామం లో పెద్దల అమావాస్య పండగ చేద్దామని సీనియర్ జర్నలిస్ట్ లక్కపత్రి నారాయణ (55) గురువారం ఉదయం కాల కృత్యాల కోసం బాత్ రూమ్ వెళు న్న క్రమం లో గుండె పోటు తో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. శుక్రవారం మిట్ట పల్లి గ్రామం లో అంతక్రియలు నిర్వహించగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మండవ, మాజీ ఎమ్మెల్యే ఎండల, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, నాగేష్ రెడ్డి, అంత క్రియల్లో పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దని కుటుంబానికి బరోసా కల్పించారు. ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ మృతి పత్రిక రంగానికి తీరని లోటని పలువురు నేతలు పేర్కొన్నారు. బారీ జన సంద్రం లో అంత క్రియలు ముగిశాయి. కుటుంబ పెద్ద దిక్కు మృతి చెందడం తో కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఇన్వెస్టిగేషన్ శిక్షణ ప్రారంభించిన సిపి

- రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవలసిన తక్షణ చర్యలు
- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య






నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 12 (ప్రజా జ్యోతి) ప్రజల రక్షణ రోడ్డు ప్రమాదాలపై సమగ్ర విచారణ కోసం, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయం లో శుక్రవారం ప్రకాష్ ఇన్వెస్టిగేషన్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించిన నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. “రోడ్డు ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తు చాలా కీలకం. ప్రతి ప్రమాదం వెనుక ఉన్న అసలైన కారణాలను వెలికితీసి, భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు ఇది ఎంతో సహాయపడుతుంది” అని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ సిబ్బంది గౌరవంగా తీసుకొని, సమర్ధంగా ఉపయోగించుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణను అందించి. రోడ్డు ప్రమాదాల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించనున్నారు. ఈ శిక్షణతో రోడ్డు భద్రత మెరుగవడం, బాధితులకు న్యాయం కలగడం మరియు భవిష్యత్తులో ప్రమాదాల నివారణకు ఉపయోగపడే సమాచారం సేకరణ సాధ్యమవుతుంది అని అన్నారు.కావున ఈ శిక్షణ సమయంలో నేర్చుకున్న ప్రతీ విషయాలను పోలీస్ స్టేషన్ లోని ప్రతీ సిబ్బంది కి తెలియజేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) శ్రీ బస్వరెడ్డి, ట్రాఫిక్ ఏ.సి.పి శ్రీ మస్తాన్ అలీ, ఈధర్ మేనేజర్ శ్రీ వర్షా నిహాంత్, సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ సాహెల్ మోటో, నూర్ ఖాట్టర్ పాల్, చిరాగ్ కాటేగర్, సి.టి.సి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివరాం, అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు, ఐ.టి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోజీవాడి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందికి

# కామారెడ్డి ఇండియ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వారి చెక్కు అందజేత

కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామంలోని ఈరోజు గ్రామ పంచాయతీ సిబ్బందికి గత సంవత్సరం గ్రామ పోస్ట్ ఆఫీస్ లో గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వారి పాలసీ తీసుకోవడం జరిగింది గ్రామపంచాయతీ సిబ్బంది గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు గ్రామ పంచాయతీ సిబ్బంది వాటర్ మెన్ భూమయ్య పోస్ట్ ఆఫీస్ లో పాలసీ తీసుకున్నారు అతను ఐదు నెలల కిందట వాటర్ ట్యాంక్ నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడటంతో కాలు విరిగింది వారికి పోస్ట్ ఆఫీస్ లో పాలసీ క్లెయిమ్ చేసుకోవడం జరిగింది ఈ రోజు 106000 ఒక్క లక్ష ఆరువేల చెక్కు రూపాయలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలోకామారెడ్డి ఎంపీడీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎంపీడీవో ఈరోజు అతనికి చెప్పు అందజేయడం జరిగింది మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోస్ట్ ఆఫీస్ పాలసీ తీసుకోవాలని అన్నారు ఆరోగ్య సమస్యలు ఎలాంటి అపాయం జరిగిన పాలసీ బాగుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీడీవో ఎంసీబా రాణి కామారెడ్డి ఇండియన్ పోస్ట్ బ్యాంక్ కామారెడ్డి మేనేజర్ అభిమన్యు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు గ్రామ కార్యదర్శి దుబ్బాక కల్పన గ్రామ పెంటయ్య అశోక్ సంతోష్ డోకోటి సుదర్శన్ రావు గైని శోభ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



### దేశ సమైక్యత సమాజం కోసం
# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి
– రాజ్యాంగ విలువల కోసం పోరాడిన యోధుడు సీతారాం ఏచూరి




**జహీరాబాద్, సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆచార్య డిగ్రీ కాలేజ్ లో నిర్వహించడం జరిగింది. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ (%ాఖీ×%) జహీరాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆచార్య డిగ్రీ కళాశాలలో సీతారాం ఏచూరి గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్య అతిథిగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మాణిక్యం మాట్లాడుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఎస్ఎఫ్ ఐ మాత్రమే కాకుండా, భారతీయ విద్యార్థి – యువజన ఉద్యమానికి, మార్క్సిస్టు ఉద్యమానికి, దేశీయ రాజకీయాలకు అపార మైన సేవలందించారు. 1974లో జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జె ఎన్ యూ)లో చదువుతూ ఎస్ఎఫ్ ఐ చేరిన ఆయన,1978 లో అఖిల భారత జాయింట్ సెక్రటరీగా, తర్వాత అఖిల భారత అధ్యక్షుడిగా (1978–1986 ) ఎన్నికయ్యారు. కేరళ లేదా బెంగాల్ నుంచి కాకుండా మొదటి అధ్యక్షుడిగా ఎస్ ఎఫ్ ఐ చరిత్రలో ఆయన పేరు ముందుంది. ఎస్ ఎఫ్ ఐ మొట్టో "స్టడీ అండ్ స్ట్రగుల్" (చదువు–పోరాటం) ని జీవితమంతా అనుసరించి, విద్యార్థుల హక్కుల కోసం, విద్యా విధానాల పోరాటంలో ముందుండే వారు. ఆయన ఎస్ ఎఫ్ ఐ జర్నల్ "స్టూడెంట్స్ స్ట్రగుల్" ఎడిటర్‌గా కూడా పనిచేసి, విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్, విద్యార్థిని విద్యార్థులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్,ఏరియా కమిటీ నాయకులు, కోటిరెడ్డి, సాయి గౌడ్,సందీప్,రిషి, తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా ఉపయోగంపై రైతులకు అవగాహన



**వెల్దుర్తి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 12** వెల్దుర్తి గ్రామంలో నానో యూరియా పిచికారి గురించి క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ నానో యూరియా ఎకరానికి 500ఎంఎల్ అవసర పడుతుందని, సాధారణ యూరియా ద్వారా మొక్కకి నత్రజని 30శాతం మాత్రమే అందుతుందని, అదే నానో యూరియా ద్వారా నత్రజని మొక్కకి 80శాతం అందుతుందన్నారు. నానో యూరియా సాధారణ యూరియా కంటే తక్కువ ధర మరియు ఎక్కువ నత్రజని మొక్కకి అందిస్తుంది. దీని వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మాజిద్, వందన, సాయి కిరణ్,రైతులు తోట నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా..నరకయాతన..





**చిన్నకోడూరు సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** యూరియా బస్తాల కోసం ఎరువుల కేంద్రాల వద్ద జాగారాలు చేసే దుస్థితి రైతన్నకు ఎదురయింది. కళ్ళ ముందు ఎదుగుతున్న పంటకు ఎరువులు వేద్దామంటే యూరియా దొరకకపోవటంతో నరకయాతన అనుభవిస్తున్నాడు. వరి పంట పొట్టకు వచ్చిన దశ దాటిపోయిన ఇప్పటివరకు సక్రమంగా యూరియా రైతుకు అందకపోవటంతో ఎరువుల బస్తాల కోసం కుస్తీ పడుతున్నాడు. మండల కేంద్రమైన చిన్నకోడూరులోని ఫర్టిలైజర్ దుకాణాల వద్ద తెల్లవారుజామున నుండి రైతులు చెప్పులను క్యూలో పెట్టి యూరియా సంచుల కోసం ఎదురుచూస్తున్నారు. ఉదయం 11 దాటిన రైతులకు యూరియా సంచులను అందించడంలో ఆలస్యం కావడంతో అధికారుల తీరుపై రైతులు మండిపడ్డారు. ప్రతిరోజు పొలాల వద్ద పనులు చేసుకుంటూ ఉండాల్సిన రైతన్న పంటలను వదిలి యూరియా బస్తాల కోసం తమకు తామే గొడవలు పెట్టుకునే స్థాయికి వచ్చామని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఓవైపు రైతులందరికీ సరిపడ యూరియా ఉందని చెప్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అన్నదాతలు యూరియా కోసం అర్ధాకలి తో అలమటిస్తు మాకు ఎప్పుడు దొరుకుతుందో యూరియా అంటూ దిగాలు పడుతున్నారు. చిన్నకోడూరులో ఆగ్రోస్ సేవా కేంద్రం, అల్లిపూర్ సొసైటీ, ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలు ఉండగా యూరియా ఎప్పుడు ఎక్కడికి వస్తుందో అర్థం కాక రైతన్న చెప్పులు అరిగేలా తిరుగుతున్నాడు. ఒక దగ్గరికి వెళ్తే ఇక్కడ ఇప్పుడు రావటం లేదు మరో దుకాణానికి వెళ్ళండి అంటూ సంబంధిత వ్యక్తులు చెప్తుండడంతో ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితిలో రైతన్న కొట్టుమిట్టాడుతున్నాడు. యూరియా కోసం రైతులు ఇంత ఇబ్బందులు పడుతున్న స్థానిక లీడర్లకు రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్టైనా లేదని ఇదంతా తమకు తామే చేసుకున్నామని ఇదేం కర్మ రా భగవంతుడా అంటూ మహిళా రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.

# రాజేశం మరణం తీరని లోటు
– మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్



**తొగుట సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సిరిసిల్ల రాజేశం అకాల మరణం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ విచారం వ్యక్తం చేశారు. తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు, సిటీ కేబుల్ నిర్వాహకుడు సిరిసిల్లా రాజేశం గురువారం అకాల మరణం చెందగా ఆయన పార్థీవ దేహానికి మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డితో కలిసి ఫారుక్ హుస్సేన్ శుక్రవారం నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ లో సీనియర్ నాయకునిగా ఎన్నో సేవలు చేయడం జరిగిందని, ప్రైవేట్ వైద్యునిగా, సిటీ కేబుల్ నిర్వాహకునిగా ఎన్నో సేవలు అందించడం జరిగిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజేశం అకాల మరణం తో గ్రామం లో తీరని విషాదం నెలకొంది. రాజేశం మరణం తో అయనపై ఆధారపడిన భార్య జ్యోతి తో పాటు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు అనాధలయ్యారు. ఆయన మృతి పట్ల సిటీ కేబుల్ నిర్వాహకులు, ఎల్ఐసీ ఎజెంట్లు, మిత్రులు, గ్రామస్తులు ఆయన అంత్యక్రియల్లో పాల్గొని తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

### వసతి గృహ విద్యార్థులకు
# విద్య, ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
– ఎంపీడీవో చంద్రశేఖర్




**అల్లాదుర్గం సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. వసతి గృహాల్లో నివసిస్తున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్య ,ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ సూచించారు. శుక్రవారం అల్లాదుర్గం ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు, మంచి విద్యను అందించేలా సంబంధిత అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు. విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, మంచి క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కిషోర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రభాకర్ , హెల్త్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ట్రాన్స్ఫార్మర్‌పై చెలరేగిన
# మంటలు.. తప్పిన పెను ప్రమాదం..



**అల్లాదుర్గం సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ట్రాన్స్ఫార్మర్ కు అగ్ని ప్రమాదం సంభవించింది. శుక్రవారం అల్లాదుర్గం పట్టణానికి విద్యుత్ సరఫరా అందించే ట్రాన్స్ఫార్మర్ మంటలు చెలరేగాయి. దీంతో అక్కడే ఉన్న దుకాణదారులు, పాదా చారులు ట్రాన్స్ఫార్మర్ పేలుతుందేమో అని భయాందోళనలకు గురై పరుగులు పెట్టారు. వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించడంతో వారు చేరుకుని ట్రాన్స్ఫార్మర్‌కు సరఫరా అయ్యే విద్యుత్ నిలుపుదల చేయడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో పలువురు నీటితో అర్పడంతో ట్రాన్స్ఫార్మర్ సమీపంలోని ప్రజలు ఊపిరి పిలుచుకున్నారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. గత కొన్ని రోజులుగా ట్రాన్స్ఫార్మర్‌కు మంటలు వస్తున్నాయని విద్యుత్ అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సిబ్బంది అధికారుల నిర్లక్ష్యం వల్ల అగ్ని ప్రమాదం సంభవించిందని, ఏదైనా జరిగి ఉంటే ఎవరు బాధ్యులవుతారని చుట్టుపక్కల ప్రాంతాలు దుకాణదారులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ట్రాన్స్కో అధికారులు ఎప్పటికప్పుడు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడం వల్ల మండల కేంద్రానికి విద్యుత్ అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్
– 3 కిలోల 200 గ్రాముల ఫైబ్రాయిడ్ గడ్డ తొలగింపు
– ఆసుపత్రి సూపరిడెంట్ హేమరాజ్ సింగ్ వెల్లడి




**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** అరుదైన ఆపరేషన్లకు కేరాఫ్ దుబ్బాక ప్రభుత్వాసుపత్రిని మరోసారి నిరూపించారు. శుక్రవారం రోజున దుబ్బాక వంద పడక ఆసుపత్రిలో మహిళ కడుపులోంచి మూడు కిలోల రెండు వందల గ్రాముల ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించారు. దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన మహిళ తీవ్ర కడుపునొప్పితో అనేక ఇబ్బందులు ఎదుర్కొని ఎన్నో ఆసుపత్రుల చుట్టూ తిరిగి నాన ఇబ్బందులు ఎదుర్కుంది. చివరగా దుబ్బాక ప్రభుత్వాసుపత్రికి రాగా ఆసుపత్రి సూపరిడెంట్ హేమరాజు సింగ్ ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా కడుపులో గడ్డ ఉందని నిర్ధారించగా నేడు ఆపరేషన్ చేసి ఆమె కడుపులోంచి మూడు కిలోల రెండు వందల గ్రాముల ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్ ఆరోగ్యశ్రీ ద్వారా చేయడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయవృత్తి ఉన్నతమైనది
– అలియన్స్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**సిద్దిపేట, సెప్టెంబర్ 12:** సమాజంలో ఎంతో మందిని ఉన్నతులుగా తీర్చిదిద్దేది కేవలం ఒక ఉపాధ్యాయ వృత్తేనని అలియన్స్ ఇంటర్నేషనల్ మొదటి ఉప ప్రెసిడెంట్ డా. బాలగంగాధర్ శాస్త్రి అన్నారు. అలియన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్ ఈశ్వర్ చరణ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులు , ఉపాధ్యాయురాలు మొత్తం ఇరవై మూడు మందికి సన్మానం, పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని గుర్తుచేసుకుంటూ వంద రోజులు వంద మొక్కలు నాటిన మంజులని ప్రత్యేకంగా సన్మానించారు. జిల్లా పి అర్ ఓ రేణుక ను ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ ఎం ఈ ఓ రాజప్రభాకర్ రెడ్డి, పిడి పసుల సతీష్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్లు ఆత్మ రాములు, వనజ, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# భర్త మరణం తట్టుకోలేక భార్య మృతి



**సిద్ధిపేట రూరల్ , సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి) :** జక్కాపూర్ గ్రామంలో అత్యంత విషాదకరమైన ఘటన చోటుచేసుకుంది. భర్త మరణం తట్టుకోలేక భార్య పురుగుల మందు సేవించి మృతి చెందడంతో గ్రామ మంతా శోకసంద్రంలో మునిగిపోయింది. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలంలోని జక్కాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ (40) వారం రోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ నడుపుతుండగా నడుపుతుండగా ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా వైద్యులు ఆయనకు పక్షవాతం అని గుర్తించారు. అప్పటి నుండి మంచానికే పరిమిత మయ్యాడు. గురువారం రాత్రి మహేం దర్ మృతిచెందాడు. భర్త మరణాన్ని తట్టుకోలేక భార్య కావ్య (33) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంది. దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ దుర్ఘటనతో గ్రామమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# దేశ అభివృద్దే..బీజేపీ లక్ష్యం
– ఎంపీ రఘునందన్ రావు
– ఘనంగా సేవ పక్షం ప్రారంభోత్సవం
– జిన్నారం మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రారంభమైన సేవా పక్షం (సేవా పక్వాడ్) లో భాగంగా జిన్నారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొత్తకాపు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్త దానా కార్యక్రమని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ "సేవే మా ధ్యేయం. ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తూ ఎల్లప్పుడూ వారి మధ్య ఉండాలి. ప్రతి ఒక్కరు సేవాభావంతో ముందుకు వచ్చి రక్తదానం చేయాలి" అని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, వంగేటి ప్రతాపరెడ్డి, శంషాబాద్ రాజు, పూడూరి సుధాకర్, గుమ్మడిదల మండల అధ్యక్షులు ఐలేష్ గోవర్ధన్ రెడ్డి, మద్దూరి రాజు, నల్లగండ్ల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి
మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్



**చిన్నకోడూరు సెప్టెంబరు, 12 (ప్రజా జ్యోతి):** నేడు సిద్దిపేట లో జరగబోయే మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని భారస మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ కోరారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక చొరవతో సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను సొంత ఆశలను నిజం చేసుకునేందుకు ఈ జాబ్ మేళా ఉపయోగపడుతుందన్నారు. బీటెక్, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, ఎం ఫార్మసీ, ఎంటెక్, ఐటిఐ (ఎలక్ట్రిక్ ఫిట్టర్), ఇంటర్, పదవ తరగతి పూర్తిచేసి అర్హత కలిగిన యువత మేళాలో పాల్గొనాలని కోరారు.

# కరంట్ షాక్‌తో వ్యక్తి మృతి



**కొండపాక సెప్టెంబరు 12 ప్రజాజ్యోతి** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపాక మండలం రవీంద్ర నగర్ లో శుక్రవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన నాలగం కనకయ్య 40 పని మీద తన ఇంటిపైకి వెళ్ళాడు. బిల్డింగ్ పై నున్న డిష్ వైరు సరి చేస్తుండగా డిష్ కేబుల్ కు విద్యుత్ సరఫరా కావడంతో కరెంటు షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కనకయ్య బీడీల కంపెనీలో పని చేస్తాడు. ఆయనకు భార్య సప్న , ఇద్దరు కుమారులు ప్రదీప్ . ప్రణీత్ ఉన్నారు. కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగారావు పిఎసిఎస్ డైరెక్టర్ సురేందర్ రావు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పందుల బెడదతో విద్యార్థులకు భయం
కొమురవెల్లి పాఠశాలలో అవ్యవస్థ



**కొమురవెల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** కొమురవెల్లి జడ్పిఎస్ఎస్ పాఠశాలలో పందుల స్వైర విహారం విద్యార్థులను భయాందోళనలకు గురిచేస్తోంది. పాఠశాల ఆవరణలో తరచూ పందులు తిరుగుతున్న కారణంగా చదువుపై దృష్టి పెట్టడం కష్టమవుతోందని తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే పందుల సమస్యను పరిష్కరించి విద్యార్థులకు భద్రత కల్పించాలని గ్రామ పంచాయతీ సెక్రటరీని వారు కోరుతున్నారు.

# సమత నగర్ లోని పార్కును అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి

**– హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సమతా నగర్లోని పార్కును అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు, మౌనిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ సమత నగర్ కాలనీ లో రూ. 68 లక్షల రూపాయలతో చిన్న పార్క్ సుందరికరణ, అభివృద్ధి నిర్మాణం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతుల మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల సిబ్బందికి వేతనాన్నిఅందించిన శ్రీరంగం ఫౌండేషన్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్బీ కాలనీ రోడ్ నం. 2, వివేకానగర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీనాకుమారి, సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనం ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025%--%2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్నిఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని12 వేల రూపాయలు చొప్పున ముగ్గురు ఉపాధ్యాయులకు చెక్కుల రూపంలో మాదాపూర్ లోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలనీ మధ్య గల పార్కును పది రోజుల్లో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం

**– పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమం లో శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీతో కూకట్ పల్లి డివిజన్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాపిరెడ్డి నగర్, ఆస్బెస్టాస్ కాలనీ మధ్య గల పార్కును ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీని, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ని త్వరితగతిన ప్రారంభం చేసే విధంగా చూడాలని, లేని పక్షంలో అక్కడ రోజు రోజుకు అసాంఘిక శక్తులు మితిమీరిపోతున్నారని కోరారు. అదే విధంగా ఆ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం మరింత మెరుగు పరిచే విధంగా సహాయ సహకారాలు అందించగలరని కోరారు. దానికి స్పందించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్ వెంటనే అధికారి ఈ ఈ గోవర్ధన్ ని వారం పది రోజుల్లో పార్కును ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని, ఓపెన్ జిమ్ కు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసేలా ఏర్పాటు చేయాలని అధికారికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో స్పాట్ అడ్మిషన్లు

**– మహేశ్వరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో బి.ఎ.,బి.కాం., బిఎస్సి లైఫ్ సైన్స్, బిఎస్సి ఫిజికల్ సైన్స్ కోర్సులలో మిగిలిన సీట్స్ కొరకు స్పాట్ అడ్మిషన్స్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. డిగ్రీ అడ్మిషన్స్ కోరే విద్యార్థులు ఈ నెల 15,16 తేదీలలో స్థానిక విద్యార్థులకు, 18,19వ తేదీలలో స్థానిక, స్థానికేతర విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలోని రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని, ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు స్పాట్ అడ్మిషన్లలో స్కాలర్ షిప్ సౌకర్యం లేదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ తెలియచేశారు.

**స్పాట్ అడ్మిషన్స్ కొరకు తీసుకురావలసిన సర్టిఫికెట్స్ :** దోస్త్ డిగ్రీ అడ్మిషన్స్ కోసం రూ.425 ఫీజు చెల్లించి క్రింద తెలియచేసిన సర్టిఫికెట్లతో (అన్ని ఒరిజినల్స్ జిరాక్స్ సెట్), టి.సి, ఇంటర్ మెమో, ఎస్ఎస్సి మెమో, బోనాఫీడే సర్టిఫికెట్స్ ఇన్కమ్ సర్టిఫికెట్ క్యాస్ట్ సర్టిఫికెట్ ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ కలర్ ఫొటోస్ (2) దోస్త్ డిగ్రీ అడ్మిషన్స్ కోసం 9440447737, 7702923044 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటా?







- రూ.5 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే
- మృతుడి కుటుంబంలో చిట్టినాడ్ కంపెనీలో ఉద్యోగం
- రైతుభీమా, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు
- నదిపై తాత్కాలిక వంతెన నిర్మాణం
- త్వరలోనే రెండు వైపులా వంతెన నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తా
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూర్ సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం సంగెంకలాన్ గ్రామంలోని దిడ్డి వాగు దాటుతుండగా గల్లంతై, మృతి చెందిన బొక్తంపల్లి మొగులప్ప కుటుంబ సభ్యులను తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే తక్షణ సహాయంగా ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా నగదు చెక్కును అందజేశారు. అనంతరం జరిగిన ఘటనకు గల కారణాలను స్థానిక నాయకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పొలాలు ఉన్న కారణంగా చెట్టినాడు సిమెంట్ కర్మాగారం సమీపంలోని దిడ్డివాగుపై నుంచి వెళ్లాల్సి వస్తుందని రైతులు చెప్పారు. వంతెన లేని కారణంగా ప్రతి ఏటా వర్షకాలంలో రైతులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తడం జరుగుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి స్థానిక ప్రజలు, రైతులు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే కర్ణాటక రాష్ట్రంలోని చిట్టినాడ్ కంపెనీ యాజమాన్యంతో సంప్రదింపులు చేసిన తదుపరి వంతెన నిర్మాణం పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మల్కాపూర్ నుండి సంగెంకలాన్ వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని చెప్పారు. ఈ రోడ్డు పనులు పూర్తి కాగానే సంగెం కలాన్ గ్రామం వద్ద గల రెండు వాగులకు వంతెన నిర్మాణం పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. భాదిత కుటుంబ సభ్యులలో ఒకరికి చిట్టినాడ్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిచ్చేందుకు ఏర్పాటు చేస్తానన్నారు. అలాగే ప్రభుత్వం ద్వారా రావాల్సిన రైతుభీమా డబ్బులు, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తానని బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యేతో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,పెద్దేముల్ మాజీ జెడ్పిటిసి దార సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగప్ప,పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, సంగం కళ్యాణ్ మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్,అధికారులు, స్థానిక ప్రజలు ఉన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**






**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి) :** మహిళలు ఆత్మ విశ్వాసంతో వ్యాపారవేత్తలుగా ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వీ హబ్ ఆధ్వర్యంలో జిల్లా స్వయం సహాయక సంఘాలు, మహిళా పారిశ్రామిక వేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం" పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యంగా మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు పొందుతున్న రుణాలచే ఆర్థికంగా ఎదిగేందుకుగాను, కుటుంబాల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సదుద్దేశంతో వెబ్ హబ్ ద్వారా వ్యాపారాలు చేసుకునే విధంగా శిక్షణతో పాటుగా మెలకువలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాల ద్వారా ఉత్పత్తి రంగంలో రాణించి, తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొనిఆదాయాన్ని సమకూర్చుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో వ్యాపారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తూ గౌరవంగా బతికేలా తమ చొరవ చూపాలని ఆయన సూచించారు. డిఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా సంవత్సరానికి 610 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలు వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ శిక్షణ ద్వారా మహిళలలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయపరంగా ఎదిగేందుకు ఎంతగానో తోడ్పాటు అందిస్తుందని ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ... టెక్స్ టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పత్తుల తయారీ, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ, పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్, వీ హబ్ ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, అడిషనల్ డిఆర్డిఓ నర్సింలు, మెప్మ పీడి రవి కుమార్, డిపిఎం కొమరయ్య, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జానకి, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన

**– బాలికలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు – పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు**






**పరిగి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ సాయి వోకేషనల్ కాలేజ్ లో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు సమక్షంలో శుక్రవారం విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు, 1930, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100 డైయల్ షీ టీం నం-181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీశైలం, అధ్యాపక బృందం, విద్యార్థినిలుతోపాటు షీటీం సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరాలి

**– వార్డు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి – మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**






**తాండూర్ సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వార్డు ప్రజల కనీస అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేయాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూర్ మున్సిపల్ కమీషనర్ యాదగిరికి సూచించారు. శుక్రవారం రోజు మున్సిపల్ కమిషనర్ యాదగిరి అధ్యక్షతన వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులతో జరిగిన సమీక్ష సమావేశనికి ముఖ్యఅతిధిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరా, వీధి ద్వీపాలు, చెత్త సేకరణ, డ్రైనేజీ వ్యవస్థపై ఆరా తీశారు. చెత్త సేకరణ వాహనాలకు అవసరమైన మేరకు మరమత్తులు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కమీషనర్కు సూచించారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ప్రజల నుండి వస్తున్న ఆదరణ, పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలపై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతే కాకుండా ప్రతి వార్డు ఆఫీసర్ కూడ ప్రజలకు అందుబాటులో ఉండటంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలపై పూర్తి అవగాహనతో ఉండాలని వార్డ్ ఆఫీసర్ లకు సూచించారు. వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, కాంట్రాక్టర్లు పూర్తి సమన్వయంతో పని చేసి అభివృద్ధి పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# 7వ ఆల్ ఇండియా ప్రిసన్స్ డ్యూటీ మీట్ - 2025

**– ఫస్ట్ ఎయిడ్ విభాగంలో పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ బంగారు పతకం**



**పరిగి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ పోలీస్ అకాడమీ హైదరాబాద్ లో సెప్టెంబర్ 9 నుండి 11 వరకు జరిగిన 7వ ఆల్ ఇండియా ప్రిసన్స్ డ్యూటీ మీట్ – 2025"లో ఫస్ట్ ఎయిడ్ విభాగంలో పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ యం. రాజ్ కుమార్ బంగారు పతకం సాధించారు. ఈ డ్యూటీ మీట్ గురించి జైలు సూపరింటెండెంట్ యం. రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జైళ్ళ శాఖ వరుసగా 3వ సారి ఓవరాల్ ఛాంపియన్ షిప్ తో విజయడంక మొగిచిందని మొత్తం 21రాష్ట్రాలు పాల్గొన్న ఈ జాతీయ స్థాయి పోటీలో తెలంగాణ రాష్ట్రం మిగతా 21 రాష్ట్రల కంటే అత్యధికంగా 21 బంగారు, 4 వెండి, 3 కాంస్య పతకాలను సాదించి "ఓవరాల్ ఛాంపియన్ షిప్" ను కైవసం చేసుకున్నదని, ఈ ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోవడం తెలంగాణ రాష్ట్రానికి వరుసగా ఇది మూడవ సారి అని అన్నారు. ఈ డ్యూటీ మీట్ పాల్గొన్న సిబ్బంది అందరికి జైళ్ళ శాఖ ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారీ వర్షాలతో ఇబ్బందులకు గురైన ప్రజలు

**– అధికారులు వారికి అండగా ఉండాలన్న కొప్పుల**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** గురువారం కురిసిన భారీ వర్షం నేపథ్యంలో మన్సూరాబాద్ డివిజన్లోని లోతట్టు ప్రాంతాలను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్థానిక వాసులతో కలిసి స్వయంగా పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆగమయ్య నగర్ కాలనీలో వర్షపు నీటి వరదతో మట్టి కొట్టుకురావడాన్ని గుర్తించి, వెంటనే సంబంధిత సిబ్బందిని అప్రమత్తం చేసి తొలగించేలా అధికారులను ఆదేశించారు.చిన్న చెరువులోకి వర్షపు నీరు రాకపోవడానికి దారులు మూసుకుపోయాయని గుర్తించి, తక్షణమే మార్గాలను శుభ్రపరచాలని అధికారులను డిమాండ్ చేశారు.మన్సూరాబాద్ పెద్ద చెరువులోకి మురుగునీరు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.గణేష్ నగర్ కాలనీలో ముందస్తు ప్రణాళికలో భాగంగా స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మించడంతో నీరు నిల్వలేదని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్ & ఎస్బి శాఖ అధికారులు డివిజన్ లో డ్రైయినేజీ వ్యవస్థ పట్ల ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసి సమస్యలను స్పెషల్ టీంల ద్వారా పరిష్కరించాలని తెలిపారు. డివిజన్లో ఏ సమస్య వచ్చినా నేరుగా తనకు తెలియజేయాలని భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు, డివిజన్ ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# మన్మరి గ్రామ హైస్కూల్ నుండి సెలెక్ట్ అయిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు దశరద్ రెడ్డి సర్

**– మన్మరి హై స్కూల్ హెచ్ఎం బసప్ప సర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**






**షాబాద్ సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి) :** మన్మరి గ్రామంలోని విద్యార్థులకు విద్యనందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుడు దశరద్ రెడ్డి సర్ కు గ్రామం తరపున ప్రత్యేక అభినందనలు,ఇలాగే ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మన్మరి గ్రామ విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చేదిద్దాలని గ్రామ ప్రజల కోరిక,ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇటీవల నిర్వహించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో మన్మర్రి హై స్కూల్ నుండి దశరథ్ రెడ్డి సార్ సెలెక్ట్ కావడం అందులో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం సంతోషించదగ్గ విషయం. ఇలాంటి గొప్ప ఉపాధ్యాయులు మన మన్నరి గ్రామంలో మన విద్యార్థులకు విద్య అందిస్తున్నందుకు గ్రామ ప్రజలందరూ సంతోషించాలి. ఇలాంటి గొప్ప ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యను సద్వినియోగం చేసుకొని విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుందాం. మంచి క్రమశిక్షణ గల విద్యనందించడంతోపాటు భవిష్యత్తులో రాబోయే ఆటంకాలను దృష్టిలో ఉంచుకొని జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలని విషయాలను సైతం ఉపాధ్యాయులు ప్రతిరోజు బోధించడం మన విద్యార్థినీ విద్యార్థుల అదృష్టం. ఎక్కడో ఉన్న ట్రస్టును మన్మరి గ్రామానికి పరిచయం చేసి పాలిటెక్నిక్ కోర్సుల్లో ట్రైనింగ్ ఇప్పించి 12 మందికి పైగా విద్యార్థులు తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసించడానికి వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి ముఖ్య కారణం మన ఉపాధ్యాయులు మన మన్మరి గ్రామ విద్యార్థిని విద్యార్థుల పట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ ఆసక్తులు మాత్రమే.

# వరద ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారా కాలనీలో గురువారం కురిసిన భారీ వర్షాలకు డివిజన్ పరిధిలోని పలు కాలనీలో నీట మునిగాయి. ఈ క్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం వరద ముప్పు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల వలన కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం హైడ్రా సిబ్బందితో కలిసి మునుగనూర్ కల్వర్ట్ వద్ద వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు,ఈ సందర్భంగా వారు బంజారా కాలనీలోకి వరద నీరు వెళ్లకుండా వరద నీటి కాలువలోకి వెళ్లే విధంగా తక్షణమే తాత్కాలికమైన కాలువను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా హయత్ నగర్ డివిజన్లో ఎక్కడ కూడా రోడ్లపై వర్షపు నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులకు వారు తెలిపారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ సంఘం చేయూత

జగిత్యాల టౌన్, సెప్టెంబర్12, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెప్యాల లో పనిచేయుచున్న పిఆర్టియుటిఎస్ సంఘ రాష్ట్ర కార్యదర్శి చింతపండు రాము స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ 2025 ఆగస్ట్ 23నదురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించగా పిఆర్టియుటిఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి వారి కుటుంబానికి శుక్రవారం రోజున



కరీంనగర్ లోని వారి స్వగృహంలో ఒక లక్ష రూపాయల1,00,000/- చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసిన పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ అంజయ్య ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,సెప్టెంబర్ 12,ప్రజాజ్యోతి
జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 లక్షలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 19



లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎమ్మార్వో వరంధన్,ఎంపీవో రవి బాబు,ఎంఈఓ గంగాధర్, మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ లు దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పెండెం రాములు,బాల ముకుందం,అబ్బారి మల్లేశం,శ్రీనివాస్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్, పెరుమండ్ల ,తిరుపతి,వెంకటేష్,గంగారెడ్డి,గంగాధర్, దుమాల రాజ్ కుమార్,ప్రిన్సిపాల్ లత దేవి,ఏఈ లు రాజ మల్లయ్య ,ధనుంజయ్,నాయకులు,ప్రజలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో కుంకుమ పూజలు


జగిత్యాల టౌన్ ,సెప్టెంబర్12,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం చింతకుంట ప్రాంతంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2025 సెప్టెంబర్ 12 భాద్రపద మాసం శుక్ల పక్షం శుక్రవారం పంచమి పర్వదినం పురస్కరించుకొని మాతలు పాల్గొని



అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడిబియ్యంసమర్పించారుకుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయపూజారిచిలుకముక్కు నాగరాజు ఆశీర్వచనములతో సత్కరించి బహూకరించారుఈ కార్యక్రమములో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వద్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు లత, మానస, సుజాత, గంగమ్మ, అర్చకులు ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొడిమ్యాల,సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి):
మండలం కొడిమ్యాల సబ్ స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మల్యాల విద్యుత్ శాఖ ఏడిఈ మహేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు కొడిమ్యాల,రామకిష్టాపూర్,కొండాపూర్,చింతల్లపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.




# కన్నీళ్లలో ఉప్పు కలలలో తీయదనం

### బాధలు గుండెలో నిండినా చిరునవ్వు పెదవులపై ఉండాలి

గొల్లపల్లి, సెప్టెంబర్ 12 ,ప్రజాజ్యోతి

మనిషి జీవితం అనేది విరుద్ధతల సమాహారం కన్నీళ్లలో ఉప్పు ఉంటుందనే వాస్తవం మనకు తెలుసు కానీ ఆ కన్నీళ్లకే కారణమయ్యే కలలు మాత్రం మధురంగా ఉంటాయి ఈ విరుద్ధతే జీవిత సౌందర్యం జీవితం కష్టాలనూ ఇస్తుంది కానీ ఆ కష్టాలనుతట్టుకునేశక్తినికూడామనలో నింపుతుంది కళ్ళు తడిసినప్పటికీ కలలు తీయగా ఉండాలని చెప్పిన ఈ మాటలలో లోతైన తాత్త్వికత ఉంది ఎందుకంటే మనిషి కన్నీళ్లు కేవలం బాధను మాత్రమే కాదు ఆశలను కూడా మోస్తాయిఆ కలలు మధురంగా ఉండడం వల్లే మనిషి జీవితం ముందుకు సాగుతుంది గుండెలో బాధలు ఎన్నెన్ని ఉన్నా చిరునవ్వు అనేది జీవనానికి తాళం చెవి లాంటిది చిరునవ్వు కేవలం పెదవుల అలంకారం మాత్రమే కాదు మనసుకు తేలికనిచ్చే ఔషధం కూడా ప్రపంచానికి మన సమస్యలు తెలియనివ్వకుండా చిరునవ్వుతో జీవించడం ఒక కళ గుండె భారాన్ని చిరునవ్వుతో తేలిక చేసుకోవడమే నిజమైనజీవనసారాంశంచిరునవ్వు మనకే కాకుండా మన చుట్టుపక్కల వారికి కూడా ఆశను పంచుతుంది

మదిలో ఆలోచనలు బాధలు వేదనలు అనేకం ఉంటాయి వాటిని మన అనే మనిషితో పంచుకోవడమే జీవనంలోని బంధాల విలువ మనసులోని గాయాలను మనిషి ఒంటరిగా మోయలేడు కానీ వాటిని మనసారా నమ్మిన వ్యక్తితో పంచుకున్నప్పుడు,ఆ భారాలు సగం తేలిపోతాయి ఇదే బంధాల బలం ఇదే సంబంధాల సౌందర్యం పంచుకున్న బాధలు తగ్గిపోతాయి, పంచుకున్నఆనందాలుపెరిగిపోతాయి జీవితంలో సులభంగా లభించేది మోసం అని చెప్పడం గొప్ప నిజం ఎందుకంటే మనిషిని మోసం చేయడం అబద్ధం చెప్పడం తేలిక. కానీ కష్టపడి సంపాదించిన గౌరవమే శాశ్వతంగౌరవం అనేది కష్టసాధ్యం, క్రమశిక్షణతో కూడుకున్న విలువ దాన్ని పొందిన వాడే నిజమైన మహానుభావుడు అంతేకాదు ప్రేమ అనేది హృదయంతో మాత్రమే లభిస్తుంది హృదయం నుంచి ఇచ్చే ప్రేమే నిజమైనది అది లెక్కలు చూడదు స్వార్థం చూడదు పరిమితులు కూడా చూడదు ప్రేమ అనేది ఆత్మీయత త్యాగం విశ్వాసం నిబద్ధతల సమాహారం స్నేహం అనేది అదృష్టం కొద్ది లభిస్తుంది ఎందుకంటే నిజమైన స్నేహితుడు మన పక్కన రావడం అదృష్టం స్నేహం అనేది

కాలమానం తేడా లేకుండా లాభనష్టాలులెక్కించకుండా నిలిచే శక్తి



ద్రోహం లేని స్నేహం మనిషి జీవితాన్ని పరిపూర్ణం చేస్తుంది అందుకే ఈ సూక్తులు మనకు నేర్పే తాత్పర్యం ఒక్కటే జీవితం విరుద్ధతలతో నిండినప్పటికీ, కలల తీయదనంతోచిరునవ్వు సౌందర్యంతో బంధాల బలంతో గౌరవం కృషితో ప్రేమ సౌమ్యతతో స్నేహంఅదృష్టంతోఅర్థవంతమవుతుంది కష్టాలను తట్టుకుని చిరునవ్వుతో ముందుకు సాగడమే నిజమైన జీవన విజయం

అనంతుల భూమయ్య


# స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ సిద్ధం

- **కేంద్రం రాష్టానికి ఇవ్వాల్సిన యూరియా ఇచ్చింది.**
- **ముందస్తు ప్రణాళిక లేకనే యూరియా ఇబ్బందులు.**
- **విలేకరుల సమావేశంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి ధ్వజం.**

సుల్తానాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ నాయకుల అసమర్ధతోనే యూరియా కొరత ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందస్తు అంచనా లేదని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిజెపి సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన యూరియా ఇచ్చిందని, యూరియా లేకపోతే బ్లాక్ మార్కెట్ కు ఎలా తరులుతోందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిజెపి సీనియర్ నేత గుజ్జుల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం రోడ్డులో గల నూతనంగా ప్రారంభించిన బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియాను సప్లై చేయడంలో ముందస్తు అంచనాలు చేయకపోవడంతోనే ఈ దుస్థితి రైతులకు ఏర్పడిందన్నారు. ఎప్పుడు ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఎమ్మెల్యేలు మంత్రులు ఏం చేస్తున్నారో అర్థం కాని అయోమయ పరిస్థితి రాష్ట్రంలో

నెలకొందని విమర్శించారు. సంవత్సరం నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని గుజ్జుల రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. ఇప్పటికైనా

ఇప్పటికే పెద్దపల్లి నియోజకవర్గంలోని మండలాల వారీగా కార్యకర్తల సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి ఆశావాహులను సిద్ధం చేస్తున్నట్లు



సొసైటీల వారీగా సంబంధిత అధికారులు రైతులకు యూరియా ఎంత ఇవ్వాలన్నది ముందస్తు అంచనా వేసి యూరియా కృత్రిమ కొరత సృష్టించకుండా రైతు లకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇవ్వాల్సిన యూరియా ఇచ్చిందని, యూరియా లేకుంటే బ్లాక్ మార్కెట్కు యూరియా ఎలా తరులుతోందని గుజ్జుల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి పార్టీ పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని, జిల్లా పరిషత్ తో పాటు మున్సిపల్ ఎంపిటిసి, జెడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల్లో బిజెపి పోటీ చేస్తుందని, పెద్దపల్లి నియోజకవర్గంలో బిజెపి బలంగా ఉందని గెలిచి తీరుతామని గుజ్జుల రామకృష్ణారెడ్డి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తెలిపారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా త్వరలోనే యూరియా ఉత్పత్తి ప్రారంభిస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సొదరి మహేందర్ యాదవ్, బిజెపి సీనియర్ నేతలు మీసా అర్జున్ రావు, చింతల లింగారెడ్డి, నారాయణస్వామి, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,ఓబీసీ జిల్లా అధ్యక్షులు చాత్రాజ్ రమేష్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిట్టవేణి సదయ్య, కామని రాజేంద్రప్రసాద్, కోట నాగేశ్వర్, గుడ్ల వెంకటేష్, మాటూరి లత, భాగ్యలక్ష్మి తో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిటిఓ లక్ష్మణ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన రవాణా శాఖ సిబ్బంది...

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి )
రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారులు రవాణా శాఖకు సంబంధింన బద్దనపల్లి స్థలం లో టెస్టులు ఫిట్నెస్ లు నిర్వహించే స్థలంలో 200 వందల వరకు పలు రకాల మొక్కలు నాటారు. ఇట్టికార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మన్ మరియు మోటార్ వాహనముల తనిఖీ అధికారి వంశీధర్ నూతనంగా విధులు నిర్వహించడానికి వచ్చిన ఎన్ఫోర్స్మెంట్ ట్రైనీ సహాయక మోటార్ వాహనముల తనిఖీ అధికారులు గ్రేగర్జాన్ రోనాల్డ్ఎడ, మరియు దండుగుల మనోజ్ కుమార్ లు జిల్లా రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ ప్రశాంత్, హోమ్ గార్డ్ ఎల్లయ్య పాల్గొన్నారు



## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)



సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శుక్రవారం రోజున మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదిన వేడుకలను సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఉదయం జామే మజీద్ నుండి సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ మిదుగా అంబేద్కర్ చౌక్ కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం జామే మజీద్ నుండి పెద్ద బజారు, పాత బస్టాండ్, గాంధీ చౌక్ మిదుగా, హజ్రత్ సయ్యద్ షావలి త్వరగా వరకు కాలినడకన ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఖీర్




ఫాతిహా చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ, ఎండి సలీం, ఎండి సత్తార్లో మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని సమస్త మానవాళి శాంతి కోసం మహమ్మద్ ప్రవక్త తన ప్రవచనాలని బోధించాలని అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరితో ప్రేమతో ఉండాలని తోచిన సహాయాన్ని తోటి వారికి అందించాలని మహమ్మద్ ప్రవక్త సూచించినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ యుసుఫ్, మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి రఫిక్ , గౌరవ అధ్యక్షుడు సయ్యద్ సమద్ , సాదిక్, జాంగిర్ , రియాజ్, ఫయాజ్ , అంజాద్, షాదాబ్, చాంద్, వాజిద్, సలీం, సోను , అఫ్రోజ్ , సమీర్, పట్టణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వీర్ల వెంకటేశ్వరరావు...

**- సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు.....**
**- హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు**

రామడుగు,సెప్టెంబర్12(ప్రజా జ్యోతి)
రోడ్డు మరమ్మత్తులు చేసి మానవత్వం చాటుకున్నాడు వీర్ల వెంకటేశ్వరరావు.కొత్తపల్లి నుండి వెలిచాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు మద్యలో పెద్ద గుంతలు ఏర్పడగా స్పందించిన



రామడుగు సింగిల్ విండో ఛైర్మెన్ వీర్ల వెంకటేశ్వరరావు శుక్రవారం తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు.సందర్భంగా వెలిచాల గ్రామస్తులు,వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

## తంగళ్ళపల్లి పీ.హెచ్.సీ ఆకస్మిక తనిఖీ

**సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి**
**అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలి**
**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 12: (ప్రజా జ్యోతి)
సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ



చేశారు.ముందుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు రిజిస్టర్, అన్ని వార్డులు, మందుల గదిలో పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు.
అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

## మానవత్వం చాటుకున్న వీర్ల వెంకటేశ్వరరావు...

**- సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు.....**
**- హర్షం వ్యక్తం చేసిన ప్రయాణికులు**

రామడుగు,సెప్టెంబర్12(ప్రజా జ్యోతి)
రోడ్డు మరమ్మత్తులు చేసి మానవత్వం చాటుకున్నాడు వీర్ల వెంకటేశ్వరరావు.కొత్తపల్లి నుండి వెలిచాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్డు మద్యలో పెద్ద గుంతలు ఏర్పడగా స్పందించిన



రామడుగు సింగిల్ విండో ఛైర్మెన్ వీర్ల వెంకటేశ్వరరావు శుక్రవారం తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు.సందర్భంగా వెలిచాల గ్రామస్తులు,వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో

తంగళ్ళపల్లి, సెప్టెంబర్ 12: (ప్రజా జ్యోతి)
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో లక్ష్మీనారాయణ. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని,అలాగే జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాల ను, నూతనంగా నిర్మిస్తున్న



అంగన్వాడీ నీ ,వంట గదిని పరిశీలించరు .
ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ అసరి బలరాజ్ యాదవ్, కందుకూరి మనోజ్ కుమార్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు ,కరోబర్ కిషన్, ఫీల్డ్ అసిస్టెంట్ బానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం అందరూ భాగస్వాములు కావాలి.

- **యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**
- **గంజాయి, డ్రగ్స్ వాడకం శారీరక %-% మానసిక ఆరోగ్యానికి హానికరం.**

పాల్వంచ(రూరల్), సెప్టెంబర్ 12,ప్రజా జ్యోతి: పాల్వంచ నవభారత్ కేఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.మాదక ద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా,ర్యాగింగ్ వ్యతిరేక








అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్య సాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు,జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి,డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని సూచించారు.గంజాయి, డ్రగ్స్ అలవాటు వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని తెలిపారు.

## ఉప ప్రత్తి మార్కెట్ ఇక శాశ్వత మార్కెట్ గా మారబోతోంది

జూలూరుపాడు, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న పత్తి ఉప మార్కెట్ మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్ యార్డ్ గా మార్చడం కోసం గత పది సంవత్సరాల నుంచి చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. ఈ క్రమంలో మార్కెట్ యార్డుకు సుమారు 10 ఎకరాల స్థలం కూడా రెవెన్యూ అధికారులు కేటాయించి అప్పచెప్పారు గత 20 సంవత్సరాల నుంచి మార్కెట్ యార్డ్ ప్రైవేట్ స్థలంలో నడిపిస్తున్నారు . సుమారు 1000 మంది హమాలీలు ఈ మార్కెట్ యార్డ్ నమ్ముకుని జీవనాధారంగా బ్రతుకుతున్నారు. లైసెన్సుడ్ బయర్లు కూడా ఇక్కడ సుమారు 20 మంది వరకు ఉన్నారు. నిత్యం కోట్లలో వ్యాపారం జరిగే ఈ మార్కెట్ యార్డుకి ఉమ్మడి జిల్లాలో నలుమూలల నుంచి రైతులు ప్రత్తిని విక్రయించుకోవడానికి జూలూరుపాడు పత్తి మార్కెట్ కు వస్తుంటారు.మినీ గుంటూరు గా ఉన్న ఈ మార్కెట్ యార్డుకు సొంత స్థలం కానీ కనీస అవసరాలు తీర్చే వసతులు కానీ లేవు. ఆదాయం మాత్రం ప్రభుత్వానికి కోట్లల్లో



ఆదాయం వస్తోంది.మార్కెట్ యార్డులో రైతులకు సరియైన సదుపాయాలు లేకపోవడం. పత్తిని విక్రయించుకోవడానికి వచ్చిన రైతులకు ఎలాంటి సౌకర్యాలు కానీ షెడ్లు కానీ లేకపోవడం. హమాలీలకు సైతం మంచినీరు మరుగుదొడ్లు విశ్రాంతి గదులు లేకపోవడంతో పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలు వచ్చిన ప్రతిని కాపాడుకోవడానికి ఎలాంటి షెడ్లు లేవు. ఇన్నిసంవత్సరాలు ప్రైవేట్ స్థలంలో నడిచిన ప్రత్తి మార్కెట్ ఈ సంవత్సరం స్థల యజమాని పంట వేసుకోవడంతో మార్కెట్ ఈ సంవత్సరం నడుస్తుందా లేదా అనే అనుమానంలో ఉన్నారు .ఈ క్రమంలో శుక్రవారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, వరంగల్ రీజన్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసులు జూలూరుపాడులో పత్తి మార్కెట్ కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. మార్కెట్ పనుల కోసం ప్రభుత్వం3 కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు చేసిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తీపి కవరు చెప్పడంతో రైతులు హమాలీలు ప్రతి బయర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మార్కెట్ కార్యదర్శి బజారు ఉన్నారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ

సత్తుపల్లి సెప్టెంబర్12(ప్రజా జ్యోతి)

స్థానిక సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం సందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి శీలం సత్యనారాయణ రెడ్డి పూలమాలవేసి,ఘన నివాళులర్పించారు. అనంతరంసభలో రావుల రాజబాబు అధ్యక్షతన జరిగిన సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు లు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి దశ నుండి అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. నిరంతరం శ్రామిక జీవుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. భారతదేశంలో ఉన్న రాజకీయాలు పెను మార్పులకు గురవుతున్నాయని, కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎ ప్రభుత్వం చట్టాలను తన ఇష్టం వచ్చినట్టు మార్చుతూ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సంస్థలన్నిటిని ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అమ్మటానికి పావులు కదుపుతోందని, ఈ చర్యలను ప్రజలంతా ఐక్య పోరాటాలతో అడ్డుకోవాలని ప్రజా వ్యతిరేక విధానాలను బలవంతంగా అమలు చేస్తే ఏమవుతుందో మన చుట్టుపక్కలున్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల పరిస్థితిలను ప్రధాని మోడీ పరిశీలించాలన్నారు. ప్రజలను తిప్పలుపెట్టే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పార్లమెంట్లో కొనియాడారు. బిజెపి అనుసరిస్తున్న వైఖరులను ధైర్యంగా ఎదుర్కొని ఇండియా బ్లాక్ ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. మతోన్మాద బిజెపితో



గొంతెత్తి నినదించడమే కాకుండా, తన వాదనా పటిమతో ప్రత్యర్థి నాయకుల మెప్పును పొందిన గొప్ప దార్శనికు డు సీతారాం ఏచూరి ప్రపంచంలో అన్ని పార్టీలు గుర్తించిన మార్క్సిస్టు మేధావి ఏచూరి అని అన్నారు. అన్ని పార్టీల నాయకులు సైతం అభిమానించే వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు. అటవీ హక్కుల చట్టం, ఉ పాధి హామీ చట్టం రావడంలో ప్రముఖపాత్ర వహించారని చెప్పారు. అభ్యుదయ భావాలు, విప్లవ పోరాటాల కలబోత ఏచూరి అని దేశానికి ప్రమాదం ఎలా పొంచి ఉందో అందరికీ తెలియజేశారన్నారు. ఏచూరి స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వర రావు, చావా రమేష్, మోరంపూడి వెంకట్రావు ఓలేటి శ్రీహరి, గుదే రాము, వలి,భాస్కర్, జిలాని, రామకృష్ణ వెంకన్న, మహిళా సంఘం నాయకులు చెరుకు రత్నకుమారి ,పుష్పవల్లి, రత్నం, నాగమణి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు.ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు.ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి, నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, పడ్డ నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైయినేజి వ్యవస్థ ఉ ండాలన్నారు.తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు



ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఎస్. నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పి పార్టీ ప్రతినిధి సిహెచ్.నాగేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## లక్ష్యంతో చదవండి ఉన్నత స్థితిలో ఉండండి ఎమ్మెల్యే రాగమయి

**చదువుకునే ప్రతి బిడ్డకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ఎమ్మెల్యే రాగమయి**

**ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారా1500 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ**

సత్తుపల్లి సెప్టెంబర్12(ప్రజా జ్యోతి)

ప్రతి ఒక్కరు లక్ష్యంతో చదివి ఉన్నత స్థితిలో ఉండాలని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీకళాశాల విద్యార్థులు సుమారు 1500 మందితో ఇన్స్పైర్ ఇగ్నైట్ మోటివేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు చదువు,అమ్మ నాన్న జీవిత నడవడిక గురించి జరుగుతున్న పరిణామాలు తెలియజెప్పాలని, లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, మోటివేషన్ క్లాసులు ద్వారా మంచి, చక్కని మార్గం ,చెడు అలవాటులకు దూరంగా ఉండి,చదివే మార్గాన్ని చూపిస్తుందని అన్నారు. ఈ మోటివేషన్ క్లాసుల ద్వారా కుటుంబ కష్టాలు, తల్లిదండ్రుల గొప్పతనం, చదువు విలువ ఎంత గొప్పగా ఉంటుందో అనే వివరాలను స్వయంగా తెలిపారని ఆనందం వ్యక్తం చేశారు. రోజురోజుకీ జరుగుతున్న పరిణామాల దృష్ట్యా, విద్యార్థులు మంచిని గ్రహించి,చెడును వదిలేసి జీవితంలో స్థిరపడాలంటే మంచిగా చదవాలని సూచించారు. చదువుకునే ప్రతి బిడ్డకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని,విద్యార్థులకు ఎటువంటి లోటు రాకుండా యూనిఫామ్,బుక్స్ మధ్యాహ్న భోజనం,డైట్, మెస్ ఛార్జీలు అభివృద్ధి చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు.






ఆశా స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు అన్నివేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ క్లాసుల ద్వారా విద్యార్థులకు ఎంతో నేర్చుకోవచ్చని, ఇలాంటి కార్యక్రమానికి ఎంతమంది విద్యార్థులు స్పందించారని తెలిపారు. సత్తుపల్లి చరిత్రలోనే 1500 మంది విద్యార్థులు ఒకేచోట ఏర్పడటం ఎంతో గర్వకారణం అని, వారి భవిష్యత్తు స్థిరపడేంతవరకు చదువుకుంటే, సమాజానికి తల్లిదండ్రులకి ఎంత మంచి పేరు వస్తుందని అన్నారు. విద్యార్థులందరికీ ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, అన్ని కళాశాల ప్రిన్సిపల్ లు, వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, కమల్ పాషా,చల్లగుళ్ల కృష్ణయ్య,తోట సుజలా రాణి,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, యూనిస్,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మోటివేషన్ క్లాస్ టీమ్స్ సుధాకర్,రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రబోరులో వైద్య శిబిరం

చర్ల, సెప్టెంబర్ 12:(ప్రజా జ్యోతి ): చర్ల మండలంలో శుక్రవారం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఎర్రబోరు గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామంలో ఇంటింటికి రాపిడ్ ఫీవర్ సర్వే చేస్తూ డ్రై డే కార్యక్రమాలు చేయించడం జరిగింది .ఈ సందర్భగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ జ్వరాలు వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పి హెచ్ సి రావాలి అని అన్ని పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయి అని చెప్పడం జరిగింది. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవలని ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ వైద్య శిబిరం లో జ్వరం తో బాధపడుతున్న నలుగురికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు చెయ్యడం జరిగింది వారికి మలేరియా లేదని పరీక్షల్లో రావటం తో వారికివచ్చింది మాములు జ్వరంగా నిర్ధారించి మందులు ఇవ్వడం జరిగింది చిరు వ్యాధులకు మందులు ఇవ్వడం



జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్, బాబురావు హెచ్ ఈ ఓ, వరప్రసాద్ హెల్త్ అసిస్టెంట్,కవిత,తదితరులు పాల్గోనడం జరిగింది.

## రైతులకు అందుబాటులో ఎరువులు పుల్లయ్య

సత్తుపల్లి సెప్టెంబర్12(ప్రజా జ్యోతి)

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, సహకార సంఘాల ద్వారా ఎరువులను విక్రయిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య అన్నారు. శుక్రవారం సత్తుపల్లి,కిష్టారం,



తుంబూరు, గంగారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని, నత్రజని అవసరం మేరకు వినియోగించాలని, కొంత మొత్తంలో నానో యూరియా, నాన్ డి ఏ పి లను పిచికారి చేయాలని సూచించారు. అనంతరం బేతుపల్లి, కిష్టారం, గ్రామాలలో వ్యవసాయ అధికారులతో కలిసి పంటలను పరిశీలించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ రెడ్డి, సీఐ టి శ్రీహరి, వ్యవసాయ అధికారి వై శ్రీనివాసరావు, ఏ ఈ ఓ లు నరేష్ సాయి,వాసంతి, ఆశాజ్యోతి, సీఈఓ లు వినయ్ కుమార్, వెంకటరత్నం,వీరస్వామి తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ అడిషనల్ ఇన్స్పెక్టర్ గా అప్పలనాయుడు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక రిజర్వు ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ గా భాద్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో




భాద్యతలు చెప్పటారు. అనంతరం అడిషనల్ డీసీపీ లా %డ% అర్డర్ ప్రసాద్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అజందజేశారు.ట్రాఫిక్ లో పనిచేసిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాంబాశివరావు ను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో తిరిగి రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశించారు.

## గిరిజన అభివృద్ధి 2047పై జాతీయ సదస్సులో ఐటిడిఏ అధికారి రాహుల్

భద్రాచలం, సెప్టెంబర్ 12 ,ప్రజాజ్యోతి : భారత రాష్ట్రపతి ఆదేశాల మేరకు గిరిజన అభివృద్ధి 2047 దృష్టి కోణంలో పురోగతి సమీక్ష, రోడ్మ్యాప్ రూపకల్పన కోసం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈనెల 9, 10 తేదీలలో జరిగిన జాతీయ సదస్సులో ఐటిడిఏ ప్రాజెక్టు





అధికారి బి. రాహుల్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని 19 మండలాలు, 130 గ్రామాల్లో అమలవుతున్న ఆది కర్మయోగి అభియాన్, దర్తీ ఆబా జన్ ఉత్కర్ష అభియాన్, పీఎం జన్మన్, అటవీ హక్కుల చట్టం వంటి పథకాల అమలు తీరుపై వివరించారు.
అర్హులైన గిరిజన రైతులకు పోడు పట్టాలు అందజేస్తున్నామని, గ్రామసభల ద్వారా అధికారుల సమక్షంలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే డిఎంటి, బిఎంటి శిక్షకులకు శిక్షణ ఇచ్చి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పారు.
భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంలో గిరిజనుల సాంప్రదాయాలు, ఆచారాలు ప్రతిబింబించే వివరాలను మ్యూజియం కాఫీ బుక్ రూపంలో మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్‌కు అందజేశారని తెలిపారు.
ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రిన్సిపాల్ సెక్రటరీలు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కొత్త ప్రత్యేకాధికారిగా శ్రీమన్నారాయణ రెడ్డి బాధ్యతలు స్వీకారం

మరిపెడ,సెప్టెంబర్12(ప్రజా జ్యోతి) మరిపెడ మండల నూతన ప్రత్యేక అధికారిగా శ్రీమన్నారాయణ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మండల



కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఏపీఓ భీమానాయక్,సీనియర్ అసిస్టెంట్ జయ,జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు,సౌజన్య,టైపిస్టు అరుణ, టీఏలు నెహ్రూ, సంతోష్, కంప్యూటర్ ఆపరేటర్లు ఉమా,మునీర్,చైతన్యతో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లంపేటలో పిడుగుపాటు కలకలం

మరిపెడ,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో గురువారం రాత్రి పిడుగు పాటు ఘటన చోటుచేసుకుంది.గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న



వంగూరి వెంకన్న, వెంకటమ్మ దంపతుల ఇంటిపై వరుసగా రెండు పిడుగులు పడటంతో ఇల్లు ధ్వంసమైంది. స్థానికుల వివరాల ప్రకారం.. రాత్రి సమయంలో ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.ఈ క్రమంలో మొదట ఇంటి మెట్లపై పిడుగు పడగా,కొద్ది నిమిషాల వ్యవధిలో స్లాబ్‌పై మరొక పిడుగు పడింది. దీంతో గృహోపకరణాలు కాలిపోయాయి. స్లాబ్‌లో పెచ్చులు ఊడిపోయాయి. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో యజమానురాలు వెంకటమ్మ సొమ్మసిల్లి పడిపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించారు. గ్రామ పరిపాలన అధికారి గణేష్ ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. పిడుగుపాటుతో పేదవాడైన వెంకన్నకు ఆస్తి నష్టం వాటిల్లిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి తక్షణ నష్టపరిహారం అందించాలని మరిపెడ స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా హిందీ దివస్ వేడుకలు

మరిపెడ,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి): మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనంతరావు





ఆధ్వర్యంలో హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న భారత రాజభాష హిందీని ప్రోత్సహించేందుకు హిందీ దివస్ జరుపుకుంటామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు సురేష్, అనిత ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు హిందీ భాష ప్రాధాన్యతపై ఉపన్యాసాలు,కవిత్వం,వ్యాస రచన, చిత్రలేఖనము, నృత్యాలు వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విజేతలకు బహుమతులుఅందజేశారు. విద్యార్థులు హిందీ భాషపై ఆసక్తిని పెంచుకోవడంతో పాటు దేశభక్తి,పరస్పర గౌరవ భావనలను పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయులు దేవుల,నెహ్రూ, సుధా, భువనేశ్వరి,పద్మ,శంకర్, సుజాతతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

మొదటిపేజీ తరువాయి..

కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తు న్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పనిచేసే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సభ నిర్వహణ, జన సమీకరణ తదితర అంశాలను పరిశీలించేందుకు ఆదివారం కామారెడ్డిలో సన్నాహక సమావేశం జరిగింది. సభ సక్సెస్ చేసేందుకు ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులకు పీసీసీ చీఫ్ మంత్రులు దిశానిర్దేశర చేశారు. అయితే తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరికతో సభను వాయిదా వేస్తున్నట్లు- టీపీసీసీ ప్రకటించింది.

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి

### అధికారులు స్పందించకపోతే బతుకమ్మ పండుగ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోనే

తొర్రూరు, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి ) గత ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇండ్లను పంపిణీ చేయకుండా ప్రజాధనాన్ని వృధా చేయటం సరికాదని తక్షణమే పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు తక్షణమే కేటాయించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలతో కలిసి రెండు పడకగదుల ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జి.నాగయ్య మాట్లాడుతూ, పార్టీ



ఆధ్వర్యంలో రెండు పడక గదుల ఇండ్లను ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే కేటాయించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అధికారులు కూడా ఇదిగో రేపు, అదిగో మాపు అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారని అన్నారు. అధికారులు కూడా రాజకీయ నాయకుల వలె హామీలు ఇవ్వడం వదిలేయడమేనా అని ఆయన ప్రశ్నించారు. నాడు రాజకీయ నాయకులే అబద్ధాలు ఆడేవారని, ఇప్పుడు అధికారులు కూడా నిజాలు మాట్లాడకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ఎద్దేవా చేశారు. ఇటీవల రెవెన్యూ డివిజన్ అధికారిని కలిస్తే వారం రోజుల్లో ఈ సమస్య పరిష్కరిస్తానని తొర్రూరు పార్టీ మండల కమిటీకి హామీ ఇచ్చారని ఆ హామీని తక్షణమే నెరవేర్చుకోకపోతే డబల్ బెడ్ రూమ్ ఇండ్ల అర్హుల అందరినీ కలుపుకొని బతుకమ్మ పండుగ ఈ డబుల్ బెడ్ రూముల్లోనే జరుపుకొని బతుకమ్మ పండుగకు రాజకీయ నాయకులను, అధికారులను ఆహ్వానించి నూతన గృహప్రవేశ ఆతిథ్యాన్ని మీకు అందజేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ బతుకమ్మ పండుగకు మా కార్యాచరణ ఏమిటో చూపిస్తామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, బొల్లం మమత, కొమ్మనబోయిన యాకయ్య, మార్క సాంబయ్య, దోనక దర్గయ్య, గజ్జి రామ్మూర్తి, తిమ్మిడి రవి, కొండ సంపత్, సూర యాకయ్య, వరలక్ష్మి, శోభ, షమీనా, శ్రీలత, అరుణ, స్వరూప, షకీలా, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ ప్రజా నాయకుడు ఓంకార్

### ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

తొర్రూరు, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి ): జీవిత చరమాంకం వరకు పీడిత ప్రజల పక్షాన పోరాడిన మద్ది కాయల ఓంకార్ నిస్వార్థ ప్రజా నాయకుడని ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




పేర్కొన్నారు. ఎం సిపిఐ వ్యవస్థాపకుడు మద్దికాయల ఓంకార్ శతజయంతి సందర్భంగా ఎం సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ లోని తిరుమల గార్డెన్ లో 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం%-%ఓంకార్ పాత్ర 'అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న అధ్యక్షత వహించగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య, సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ సభ్యులు గుర్రం విజయ్ కుమార్ లతో కలిసి గాధగోని రవి కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టిచాకిరీని నిర్మూలించాలి, దున్నేవానిదే భూమి అనే నినాదాలతో ప్రజల ముందుకు వచ్చి ఆంధ్ర మహాసభలో 15 ఏళ్ల ఓంకార్ వలెంటీర్‌గా చేరి తరువాతి పోరాటంలో తుపాకీ చేతపట్టి నిజాం పాలనకు ఎదురొడ్డి పోరాడారన్నారు. 1972 నుంచి 83 వరకు మూడుసార్లు సీపీఎం నుంచి, 1985 నుంచి 1994 వరకు రెండుసార్లు ఎంసీపీఐ(యు) నుంచి మొత్తం ఐదుసార్లు (22 సంవత్సరాలు) నర్సంపేట ప్రజలు ఓంకార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని గుర్తు చేశారు. సాగుభూమి, సాగునీరు, ఇళ్ల స్థలాల పంపిణీ, మిగులు భూముల పంపకం, తాగునీరు, నిరుద్యోగ సమస్య, కార్మికుల, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ ప్రజలచే అసెంబ్లీ టైగర్ గా మన్ననలందుకున్నారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ హిందూ, ముస్లిం కొట్లాటగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఓంకార్ స్ఫూర్తితో పేద ప్రజల పక్షాన ఎం సిపిఐ నికార్సుగా నిలబడుతుందన్నారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఓంకార్ పాత్ర కీలకమని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లడంలో ఆయన ఎనలేని కృషి చేశాడన్నారు. అడవులపై ఆదివాసులకే హక్కులు ఉండాలని నినాదించాడని తెలిపారు. ఓంకార్ స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమాలకు మద్దతుగా నిలవాలని కోరారు. సాయిధ పోరాటానికి సంబంధం లేని బిజెపి విమోచన పేరుతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. సదస్సు అనంతరం తొర్రూరు పట్టణంలో పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సదస్సులో ఎంసిపిఐ నియోజకవర్గ ఇంచార్జ్ గుగులోత్ అరుణ్ నాయక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న, న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గౌని ఐలయ్య, ఎం సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, నాయకులు మంద రవి వనం సుధాకర్ కుంభం సుకన్య వాస్కుల మట్టయ్య వరికుప్పల వెంకన్న పెద్దార రమేష్ ఎన్ రెడ్డి హంసా రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు నూకల ఉపేందర్ కన్నం వెంకన్న కుసుంబ బాబూరావు, నాగెల్లి కొమురయ్య, గుండబోయిన చంద్రయ్య, మైదం శెట్టి రమేష్, వంగల రాగసుధ, గడ్డం నాగార్జున , కర్ర రాజిరెడ్డి, సావిత్రి , అనిల్ కుమార్, పల్లె మురళి , అంగడి పుష్ప, సాగర్ రాజా సాహెబ్, బుచ్చి రామయ్య, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీల కర్కీ

మొదటిపేజీ తరువాయి..

జరిగింది. కొద్దిమంది మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వెంటనే కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదించినట్లుగా సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. కాగా.. నేపాల్ రాజకీయాల్లో కొద్ది రోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. నేపాల్ రాజకీయ సంక్షోభం రోజుకో మలుపు తిరుగుతోంది. తాత్కాలిక ప్రధానిగా పలువురి పేర్లు వినిపించాయి. రెండు రోజుల పాటు తాత్కాలిక ప్రధాని ఎవరనే అంశంపై చర్చలు జరిగాయి. ఎట్టకేలకు తాత్కాలిక ప్రధానమంత్రిగా మాజీ ప్రధాన న్యాయమూర్తి సుశీల కర్కీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు ఆమె పేరును జెన్ జెడ్ ఉద్యమకారులు ఎంపిక చేశారు. ఆమె ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. సామాజిక మాధ్యమంపై నిషేధం, అవినీతికి వ్యతిరేకంగా యువతరం (జెన్-జీ) చేపట్టిన తీవ్ర నిరసనల ఫలితంగా ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనలతో దేశంలో రాజకీయ సంక్షోభం ఏర్పడింది. ఈ నేపథ్యంలో, జెన్-జీ నిరసనకారులు, అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్, ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్డెల్ మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. అందరి మధ్య కుదిరిన ఏకాభిప్రాయం మేరకు సుశీల కర్కీని ఆపద్ధర్మ ప్రధానిగా నియమించేందుకు మార్గం సుగమమైంది. ఆమె నేతృత్వంలో చిన్న మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయనున్నారు. తొలి మంత్రివర్గ సమావేశం జరిపి, ఫెడరల్ పార్లమెంటుతో పాటు ఏడు రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయాలని సిఫార్సు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.
వాస్తవానికి, తాత్కాలిక ప్రధాని పదవికి తొలుత పలువురి పేర్లు వినిపించాయి. దేశ విద్యుత్ సంక్షోభాన్ని పరిష్కరించి పేరుగాంచిన ఇంజినీర్ కుల్మన్ ఘీసింగ్ పేరు బలంగా ప్రచారంలోకి వచ్చింది. అదేవిధంగా, నిరసనకారుల్లో మంచి ఆదరణ ఉన్న ఖాట్మండు మేయర్, ర్యాపర్-రాజకీయవేత్త బాలేంద్ర షా కూడా రేసులో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, ప్రధాని పదవి చేపట్టేందుకు ఆయన ఆసక్తి చూపలేదని, సుశీలా కర్కీ అభ్యర్థిత్వానికే మద్దతు తెలిపారని సమాచారం. దీంతో, అన్ని వర్గాల ఆమోదంతో సుశీల కర్కీ ఎంపిక ఖరారైంది.

# సింగరేణి మనుగడ కోసం కీలక నిర్ణయం

- **ఇకపై బొగ్గు గనుల వేలంపాటల్లో పాల్గొననున్న సింగరేణి**
- **వేలంపాటల్లో బ్లాకులు దక్కితే ఉద్యోగ భద్రత %-% రాష్ట్రానికి లాభం**
- **60 వేల కోట్ల రెవెన్యూ నష్టం తర్వాత వ్యూహాత్మక మలుపు**
- **40 వేల రెగ్యులర్, 30 వేల కాంట్రాక్టు కార్మికుల భవిష్యత్తు కొత్త బ్లాకులపై ఆధారపడి ఉంది**
- **గ్రీన్ ఎనర్జీ, బంగారం%-%రాగి అన్వేషణతో విస్తరిస్తున్న సింగరేణి**
- **విలేకరుల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): సింగరేణి సంస్థ మనుగడ, వేలాదిమంది కార్మికుల భవిష్యత్తు, రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఇకపై దేశంలో జరిగే బొగ్గు గనుల వేలంపాటల్లో సింగరేణి సంస్థ కూడా పాల్గొననున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు శుక్రవారం ప్రకటించారు. హైదరాబాద్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ.. "గతంలో వేలంపాటల్లో పాల్గొనకపోవడం వల్ల సింగరేణి రెండు ప్రధాన బొగ్గు బ్లాకులను కోల్పోయింది. దీంతో సంస్థకు రూ.60 వేల కోట్ల రెవెన్యూ, రూ.15 వేల కోట్ల లాభాలు దూరమయ్యాయి. ఇది ఘోర తప్పిదం" అని స్పష్టం చేశారు. కొత్తగూడెం, సత్తుపల్లి, కోయగూడెం ప్రాంతాల్లో ఉన్న బొగ్గు బ్లాకులు ప్రైవేటు సంస్థలకు దక్కడం వల్ల సింగరేణి వెనకబడి పోయిందని ఆయన గుర్తు చేశారు. జిల్లాలోని గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గిపోతుండటంతో మరో ఐదేళ్లలో పది గనులు మూతపడే ప్రమాదం ఉందని, దీంతో వేలాది మంది ఉద్యోగుల భవిష్యత్తు అనిశ్చితంగా



మారుతుందని వివరించారు. ప్రస్తుతం సింగరేణిలో 40 వేల రెగ్యులర్ ఉద్యోగులు, 30 వేల కాంట్రాక్టు సిబ్బంది పని చేస్తున్నారు. వీరి భవిష్యత్తు కొత్త బొగ్గు బ్లాకులపై ఆధారపడి ఉందని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
"వేలంపాటల్లో సింగరేణి బ్లాకులు దక్కించుకుంటేనే ఉద్యోగ భద్రత, సింగరేణి మనుగడ రెండు కూడా కాపాడబడతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం బొగ్గు ఉత్పత్తి కాకుండా, సింగరేణి విస్తరణ దిశగా కూడా పలు నిర్ణయాలు తీసుకుంటోందని ఆయన వెల్లడించారు. "సింగరేణి గ్లోబల్" పేరుతో అంతర్జాతీయ ఖనిజ రంగంలోకి ప్రవేశించి కీలక ఖనిజాల ఉత్పత్తికి సిద్ధమవుతోందన్నారు. ఇప్పటికే కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లా దేవదుర్గ్ ప్రాంతంలో బంగారం, రాగి అన్వేషణకు 37.75 శాతం రాయల్టీతో లైసెన్సు సాధించిందని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి ముందడుగు వేసిందని, సోలార్, పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ప్రత్యేకంగా "సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్" ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సంస్థ సిఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ.. సింగరేణికి 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్నా, కొత్త బొగ్గు బ్లాకులు లేకపోవడం వల్ల పరిమితంగా మిగిలిపోయాం. రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలపడం వల్ల సింగరేణి మరల ముందుకు సాగడానికి అవకాశం లభించింది" అని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటకలో మళ్లీ కులగణన

మొదటిపేజీ తరువాయి..

మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్లడించారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా సర్వే అవసరమని ఆయన అన్నారు. సమాజంలో అనేక కులమతాలతో పాటు- సామాజిక అసమానతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమేనని.. ప్రజలందరికీ సమాన సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగం చెబుతోంది. దాని ప్రకారమే.. ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుందని సిద్ధరామయ్య తెలిపారు. 2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో రాష్ట్రంలో మరోసారి కులగణన చేపట్టనున్నట్లు- ప్రకటన వెలువడింది. రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇటీవల కర్ణాటక ప్రభుత్వానికి సూచించింది.

## బ్రహ్మానందం ప్రతిభ కలిగిన నటుడు

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణం ఎంతోమందికి మార్గదర్శకం. బ్రహ్మానందం తాజాగా రాసిన తన ఆత్మకథ పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. స్క్రీన్ మీద బ్రహ్మానందం కనిపిస్తేనే ప్రేక్షకులకు నవ్వొస్తుందని వెంకయ్య నాయుడు అన్నారు. బ్రహ్మానందం హిందీ, ఇంగ్లిష్ లో మి అండ్ మై పేరుతో పుస్తకాన్ని రాయగా, ఈ పుస్తకాన్ని ఢిల్లీలో వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. బ్రహ్మానందం సినిమాల్లో ఎనలేని పేరును సంపాదించుకున్నారు. ఆయన జీవిత చరిత్రను హిందీ, ఇంగ్లిష్ లో తీసుకొచ్చారు. ఆ పుస్తకాన్ని నేను ఆవిష్కరించడం సంతోషంగా ఉంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967